

16వ పేజీలో...

## మధిర, ఎర్రుపాలెం మండలాల్లో 14 వంతెనలకు అనుమతులు

**డిప్యూటీ సీఎం కృషితో బ్రిడ్జిల నిర్మాణానికి రూ.47.90 కోట్లు మంజూరు**

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 13, జూన్ 2026 16 పేజీలు

# కార్మికుల నిరీక్షణకు.. తెర

- మెడికల్ బోర్డును అత్యంత పారదర్శకంగా, వివాదరహితంగా నిర్వహించాలి
- అర్హులైన వారికీ కారుణ్య నియామకాలు అందేలా చర్యలు చేపట్టాలి
- నేడు మంచిర్యాలలో 335 మంది వారసులకు నియామక పత్రాలు
- సింగరేణి యాజమాన్యానికి ఉప ముఖ్యమంత్రి ఆదేశం







## అతి త్వరలో యథావిధిగా సింగరేణి మెడికల్ బోర్డు

కొత్తగూడెం, జూన్ 12 ప్రభాతవార్త

సింగరేణి కార్మికుల సంక్షేమం, వారి కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మెడికల్ బోర్డు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిష్పాక్షికంగా, వివాదరహితంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. సింగరేణిలో వివిధ కారణాలతో కొద్ది కాలంగా నిలిచిపోయిన మెడికల్ బోర్డును అతి త్వరలో ప్రారంభించాల్సిందిగా సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. సింగరేణి అభివృద్ధిపై ఇటీవల కోల్ బెల్ట్ ప్రాంత శాసన సభ్యులు, మంత్రులతో నిర్వహించిన సమావేశం సందర్భంగా మెడికల్ బోర్డు అంశాన్ని వారు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఈ అంశంపై కార్మికుల ఆందోళనలను వివరించారని చెప్పారు.

2వ పేజీలో...



# బీజేపీపై పొంగులేటి ఫైర్

## దొంగ చాటుగా ఓట్లని తొలగిస్తున్న కేంద్రం

- ఎస్ ఐ ఆర్ ఒక భూతం...
- కాంగ్రెస్ బలంగా ఉన్న చోట ఓట్ల తొలగింపునకు కుట్ర
- 30 నుంచి 35 శాతం ఓట్లను 'ఫేక్' పేరిట లేపేసే ప్లాన్
- బీహార్, బెంగాల్ ఫార్ములాను ఇక్కడా ప్రయోగిస్తున్నారు
- సిబిఐ,ఈడీలతో ప్రతిపక్ష ప్రభుత్వాలపై దాడి..
- కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి
- పాలేరు 'బి.ఎల్.ఏ'ల శిక్షణ శిబిరంలో మంత్రి పొంగులేటి నిప్పులు

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

బిజెపిపై రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫైర్ అయ్యారు... దేశంలో కాంగ్రెస్ పార్టీని బిజెపి ఎలా ఇబ్బంది పెడుతుందో వివరిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు... కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రతిపక్ష పార్టీలను, ప్రతిపక్ష ప్రభుత్వాలను టార్గెట్ చేస్తూ ప్రజాస్వామ్య విరుద్ధమైన కుట్రలకు తెరలేపిందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా

2వ పేజీలో...

# దొంగ బిల్లులా.. అవెంతలో తెస్తాం

అశ్వారావుపేట/ప్రభాతవార్త

ఎంకిపెళ్ళి సుబ్బిచావుకన్న చందంగా.,పేట ఇసుక దందా కాస్తా నియోజకవర్గ అధికార కాంగ్రెస్ అసమ్మతి వాదుల చేతిలో పాశుపతాస్త్రం కాబోతున్నట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. అనాదిగా కాంగ్రెస్‌ని నమ్ముకున్న అనేకమంది.. తమకు ఈ ప్రభుత్వంలో కనీసంగా ఒక్క రూపాయి లబ్ధికూడా లేకుండా ఏకపక్ష పాలన సాగుతున్నదని.,అదే సమయంలో ఓ బలమైన వర్గం మొత్తం వ్యవస్థని తమ చెప్పుకిందకి తెచ్చుకుని కోటానుకోట్ల ప్రజాహిత పనుల్ని కొల్లగొట్టి కులుకుతున్నదంటూ

2వ పేజీలో...



- కాంట్రాక్టర్ తాబేదార్ల తెంపరితనం
- అదంత తేలిక కాదని తెలియదు పాపం
- సాంకేతికంగా అడ్డంగా ఇరుక్కుపోతారు
- ఇప్పటికే చాలా పేమెంట్లు పూర్తయ్యాయి
- ఇసుక రశీదులు ఇప్పుడు చూపిస్తారా
- ఓ భారీ భవనానికి వాగు ఇసుకనే వాడేశారు
- క్వాలిటీ కంట్రోల్ పరీక్షలు చేస్తే రంగు తేలుతుంది
- ఇల్లీగల్ శాండ్ దందాలతో కాంగ్రెస్‌కి అప్రదిష్ట
- హైకమాండ్‌కి ఆధారాలతో నివేదించేందుకు రంగం సిద్ధం
- అసమ్మతి వాదులంతా త్వరలో ఛలోహైద్రాబాద్

# కార్మికుల నిరీక్షణకు తెర...

మొదటి పేజీ తరువాయి..

ఆ సమావేశంలో వ్యక్తమైన అభిప్రాయాలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి, కార్మికుల ప్రయోజనాలను కాపాడే దిశగా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.

### పారదర్శకంగా, వివాదరహితంగా నిర్వహించాలి

మెడికల్ బోర్డు ప్రక్రియ ద్వారా నిజంగా అర్హులైన ఉద్యోగులకు మాత్రమే ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా వారి వారసులకు కారుణ్య నియామకాల రూపంలో ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి అక్రమాలు, అవకత వక లు, మధ్యవర్తిత్వం లేదా మోసాలకు తావు లేకుండా కట్టుదిట్టమైన వ్యవస్థను అమలు చేయా లని స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమం విష యంలో ప్రజా ప్రభుత్వం అత్యంత బాధ్య తాయుతంగా వ్యవహరిస్తోందని, మెడికల్ బోర్డు ప్రక్రియపై పూర్తి విశ్వాసం ఉంచి యాజమా న్యా నికి సహకరించాలని కార్మికులకు సూచించారు.

### నేడు మంచిర్యాలలో నియామక పత్రాలు...

ఇటీవల కాలం వరకు కారుణ్య నియామకాలు, డిపెండెంట్ ఉద్యోగాలకు అర్హత సాధించిన 335 మంది వారసులకు మంచిర్యాలలో శనివారం (ఈ నెల 13వ తేదీ) జరిగే కార్యక్రమంలో ఉద్యోగ నియామక పత్రాలను అందజేయనున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి తెలియజేశారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. సింగరేణిలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న మారుపేర్ల అంశం తమ దృష్టిలో ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ అంశాన్ని పరిష్కరించేందుకు ఉన్న మార్గాలను అన్వేషిస్తున్నట్లు, ఇందులో భాగంగానే ఈ అంశంపై న్యాయ పరమైన సలహా తీసుకుంటున్నట్లు వెల్లడించారు. నిబంధనల మేరకు న్యాయ సలహా ప్రకారం సానుకూలంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

### ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ సింగరేణి...

అలాగే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణి లో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత సింగరేణిలో 2,657 పోస్టులను భర్తీ చేశామన్నారు. వీటిలో 555 ఎక్స టర్నల్ పోస్టులు ఉండగా... 2,102 కారుణ్య నియామక ఉద్యోగాలను ఇవ్వడం జరిగిందన్నారు. ప్రత్యక్ష ఉద్యోగాల భర్తీని కూడా ఆన్లైన్ పద్ధతిలో చేపట్టి వివాద రహితంగా అర్హులందరికీ ఉద్యోగాలు కల్పించామన్నారు. కారుణ్య నియామకాల కోసం ఉన్న గరిష్ట వయోపరిమితిని 35 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలకు పెంచడం ద్వారా మరింత మంది అర్హులకు అవకాశం కల్పించామని తెలిపారు. ఇప్పటికే 200 మంది లబ్ధి పొందారని వెల్లడించారు. దేశంలోనే తొలిసారిగా సింగరేణిలో పనిచేస్తున్న 40 వేల మంది ఉద్యోగులకు భరోసా కల్పించేలా రూ.1.25 కోట్ల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించామని తెలిపారు. ఇదే కాకుండా బ్యాంకులతో సంప్రదింపులు జరిపి ఇటీవలే సింగరేణి ఉద్యోగుల కోసం రూ.10 లక్షల ఉచిత సహజ బీమా సదుపాయాన్ని కూడా కల్పించామన్నారు. అలాగే కాంట్రాక్టు కార్మికులకు కూడా 40 లక్షల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించామ న్నారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా కార్మికులకు లాభాల వాటాను చెల్లించామని తెలియ జేశారు. గత రెండేళ్లలో రూ.1500 కోట్లను లాభాల వాటా రూపేనా చెల్లించినట్లు వెల్లడించారు.

గతంలో ఎప్పుడూ లేని విధంగా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కూడా బోనస్సు చెల్లిస్తున్నామని, 202324లో ఒక్కొక్కరికీ రూ.5,000 చొప్పున, 202425లో రూ.5,500 చొప్పున లాభాల బోనస్సు పంపిణీ చేసినట్లు తెలిపారు. సింగరేణిలో ప్రతీ ఉద్యోగికి అత్యాధునిక వైద్య సేవలు అందించే లక్ష్యంతో అన్ని ఏరియా ఆసుపత్రుల ఆధునికీకరణ చేసేలా చర్యలు తీసుకోవడమే కాకుండా గోదావరిఖని లో క్యాథ్ ల్యాబ్ను ఏర్పాటు చేశామన్నారు. ఉద్యోగులు, వారి తల్లిదండ్రులు, డిపెండెంట్ పిల్లల వైద్య సేవల కోసం ఏటా రూ.300 కోట్లకు పైగా వెచ్చిస్తున్నట్లు వెల్లడించారు.

# బిజెపిపై పొంగులేటి ఫైర్

మొదటి పేజీ తరువాయి..



బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాల్లో అప్రజాస్వామిక పాలన సాగుతోందని మండిపడ్డారు. టీపీసీసీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల (బి.ఎల్.ఏ) అవగాహన శిక్షణ శిబిరం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేట క్రాస్ రోడ్డులో గల పీవీఆర్ గార్డెన్స్ లో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి.. కేంద్ర ప్రభుత్వ వైఖరిని, బీజేపీ రాజకీయ వ్యూహాలను ఎండగడుతూ సుదీర్ఘంగా ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం చట్టం రూపంలో తీసుకువచ్చిన 'ఎస్ఐఆర్' ఒక పెద్ద భూతం లాంటిదని, ఇది ముమ్మాటికీ దొంగదారి చర్యేనని మంత్రి విమర్శించారు. "కాంగ్రెస్ పార్టీ ఎక్కడైతే బలంగా ఉందో, ఎక్కడైతే మనకు ఓట్లు ఎక్కువగా ఉన్నాయో.. అక్కడ ఒక పద్ధతి ప్రకారం దాదాపు 30 నుంచి 35 శాతం ఓట్లను 'ఫేక్ ఓట్లు'గా చిత్రీకరించి, వాటిని జాబితా నుంచి తొలగించేందుకు కేంద్రం పెద్ద కుట్ర చేస్తోంది. ఓటరు వయస్సులో స్వల్ప తేడాలున్నా, పేర్లలో స్పెల్లింగ్ మిస్టేక్స్ (రావుకు బదులు రెడ్డి, హుస్సేన్ బదులు శ్రీ అని పడటం) ఉన్నా.. వాటన్నింటినీ వంకగా చూపి ఓట్లను లేపేసే ప్రమాదం ఉంది. ఇప్పటికే బీహార్, వెస్ట్ బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో ఈ పద్ధతిని ప్రయోగించి సక్సెస్ అయ్యారు. అదే ఫార్ములాను ఇప్పుడు తెలంగాణలోనూ ప్రయోగించాలని చూస్తున్నారు. దీన్ని కాంగ్రెస్ సైనికులు గట్టిగా తిప్పికొట్టాలి" అని మంత్రి పిలుపునిచ్చారు. రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ఉదంతాన్ని మంత్రి పొంగులేటి ఈ సందర్భంగా ప్రస్తావించారు. మీనాక్షి నటరాజన్ కి కావలసిన ఓట్ల కంటే 11 ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. అయినప్పటికీ కేవలం ఒక పాత ఎఫ్ఐఆర్ కాగితాన్ని సాకుగా చూపి, ఎన్నికల అధికారులపై తీవ్ర ఒత్తిడి తెచ్చి అక్రమంగా ఆమె నామినేషన్ను తిరస్కరింపజేశారు. ఈ రకంగా కాంగ్రెస్ పార్టీకి దక్కాల్సిన ఒక రాజ్యసభ స్థానాన్ని వాళ్ళు దొంగిలించారు. నిన్నటి వరకు ఓట్లను దొంగిలించిన వాళ్ళు.. ఈరోజు ఏకంగా సీట్లనే దొంగిలించే దుస్థితికి కేంద్ర ప్రభుత్వం దిగజారింది" అని నిప్పులు చెరిగారు. బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం దేశంలోని ప్రతిష్టాత్మక దర్యాప్తు సంస్థలను వేట కుక్కల్లా వాడుకుంటోందని మంత్రి తీవ్రంగా ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ చేతుల్లో ఉన్న సీబీఐ , ఈడీ , ఇన్‌కమ్ టాక్స్ సంస్థలను అడ్డం పెట్టుకుని, వేరే పార్టీల తరఫున గెలిచిన ప్రజాప్రతినిధులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఆయా రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాలను కూల్చేందుకు కుట్రలు పన్నుతున్నారని, భారతదేశంలో ఎక్కడ బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్నా ఇదే రకమైన దుర్మార్గపు పరిపాలన సాగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.



### ప్రతి ఓటూ కాంక్రీట్ గోడ కావాలి..

జూన్ 25 నుంచి జూలై 24 వరకు నెల రోజుల పాటు బూత్ లెవెల్ అధికారులు నిర్వహించే 'ఓట్ మ్యాపింగ్' ప్రక్రియపై కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. "ఉద్యోగాలు, చదువుల రీత్యా ఖమ్మం, హైదరాబాద్‌లలో ఉండే మన వాళ్ళు అధికారులు వచ్చినప్పుడు ఊర్లో లేరనే సాకుతో ఓట్లు తొలగించే ప్రమాదం ఉంది. అధికారులు వచ్చే ముందే గ్రామంలో చాటింపు వేయించి వేరే ఊర్లలో ఉన్న మన ఓటర్లను రప్పించి ఓటు కాపాడుకోవాలి. మనకు దొంగ ఓట్లు అవసరం లేదు.. మనకున్న జనాదరణతో ప్రతి ఓటునూ ఒక కాంక్రీట్ గోడ లాగా కాపాడుకోవాలి" అని స్పష్టం చేశారు. దేశం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కాబోయే ప్రధానమంత్రి, మన నాయకుడు రాహుల్ గాంధీకి కార్యకర్తలంతా సైనికుల్లా అండగా నిలబడాలని, ఈ అక్రమ ఎస్ఐఆర్ కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లి సమర్థవంతంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, పీసీసీ ప్రతినిధి సుధాకర్, ఖమ్మం టౌన్ ప్రెసిడెంట్, ఏదులాపురం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, 291 బూత్‌ల బి.ఎల్.ఏలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దొంగ బిల్లులా అవెంతలో తెస్తాం

మొదటి పేజీ తరువాయి..

పెద్దఎత్తున నిరసన సెగలు చిమ్మేందుకు అనువైన వేదికని దాదాపు సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తున్నది. నియోజకవర్గంలోని అన్ని మండలాల ద్వితీయ తృతీయ అసమ్మతి నాయకులు ఒకే లక్ష్యంతో సంఘటిత మవుతున్నారనేది బహిరంగ రహస్యం. కొన్ని గ్రామాల్లోని కొందరు ప్రముఖులు తిరుగుబాటు బావుటా ఎగరేసేందుకు నాయకత్వం వహిస్తున్నారు. ఇదే విషయాన్ని కొందరు కీలక నాయకులు ప్రభాతవార్తతో మాట్లాడారు కూడా. కేవలం ఒక వర్గం మాత్రమే ప్రజాహిత పనులను నిలువునా దోచుకుంటున్నదని., అశ్వారావుపేట ఇసుక మాఫియా మట్టి మాఫియాలు అందుకు పరాకాష్ఠ అనీ.,ఇలాంటి అనేక ప్రధాన అంశాలతో కూడిన ఆరోపణల నివేదికని తాము హైకమాండ్‌కి త్వరలో అందించనున్నామని వాళ్ళు పెదవి విప్పారు. నిప్పుకి గాలి తోడైనట్లుగా దమ్మపేట మండలంలో మొన్నీమధ్యన చెలరేగిన "అమాత్య సంఘర్షణ".., దరిమిలా ఏర్పడిన తీవ్ర మనస్తాపాలూ నిండా మూడేళ్ళు నిండకముందే పార్టీని ఉక్కిరిబిక్కిరి చేసి పారేస్తున్నాయి. కొన్ని పత్రికలు(వార్తకాదు) ఈ విషయాన్ని తాజాగా రిపోర్ట్ చేశాయి. సీనియర్ మంత్రి తుమ్మలకు అవమానం జరిగిందనీ.,అందుకు ఆయన అభిమానులంతా మనస్తాపం చెందుతున్నారనేది ఇప్పుడు జిల్లా వ్యాప్త చర్చకు దారితీసింది. ఇందులో నిజాలేమిటో ఇప్పటికిప్పుడు బయటపడకున్నా.,ఒకవేళ వాస్తవ వక్రీకరణ జరిగినా.,దాని పర్యవసానాలేవైనా ఉంటే అవి తర్వాతి కాలంలో తప్ప ప్రస్తుతానికి అర్థంకావు.

### బిల్లులా అవెంతలోకి తెస్తాం

పైన ప్రస్తావించినదంతా నియోజకవర్గ కాంగ్రెస్ అంతర్గత రాజకీయం. మరి ఇసుక దందాకీ పై దానికీ లింకేమిటనే అనుమానం సహజంగా కలుగుతుంది. నిజమే.,కానీ ఇక్కడే అసలు కథ ముడిపడి ఉన్నది. ఎలా అంటే అశ్వారావుపేట పట్టణంలో ప్రస్తుతం నడుస్తున్న కోటానుకోట్ల విలువైన ప్రజాహిత భవనాల నిర్మాణానికి వినియోగిస్తున్న ఇసుక వ్యవహారం ఇప్పుడు రాష్ట్రస్థాయి సమస్యగా మారింది. ఓ రూ.30కోట్ల భవనానికి సంబంధించి రెండు కోణాల ఆరోపణ లున్నాయి. మొదటిదేమో ఆంధ్రానుంచి అనాథరైజ్డ్ శాండ్‌ని తెచ్చి వాడారని.,మరి అలాంటప్పుడు తెలంగాణా రీచ్‌ల వే బిల్లులు (బిల్లుల డ్రా సమయంలో) సమర్పించాలి కదా. మరి ఆవిధంగా అసలైన రశీదులే పెట్టి పేమెంట్లు తీసుకున్నారా అనేది తేలాలి. ఇంకోటేమంటే..మేం నిన్న రాసిన వార్తలో ఓ విషయాన్ని స్పష్టంగా పొందుపరిచాం. మేమెక్కడా దొంగ బిల్లులు పెడుతున్నారని అనలేదు. ఇదంతా అనుమానమే అన్నాం. ఒకవేళ ఇందులో నిజం కాకపోతే సంబంధిత రూ.30కోట్ల కాంట్రాక్టర్ వచ్చి పూర్తి వివరాలు బయటపెట్టే వీలున్నదని మాత్రమే పేర్కొన్నాం. కానీ గురువారం నాడు దీనికి సంబంధించిన వార్త ప్రచురితం కాగా...సాయంత్రం దాకా మరి ఆ కాంట్రాక్టర్ ఎందుకు స్పందించలేదు. మేం అధికారిక గోదారి రీచ్ నుంచే ఇసుక తెచ్చామని చెప్పాలికదా. అంతే కాదు పని కానిచ్చేసిన తర్వాత ఎప్పుడో వీలున్నప్పుడు అఫిషియల్ రీచ్‌ల బిల్లులు సమర్పించడంలో సాంకేతిక అవరోధాలు ఎన్నుంటాయో తర్వాతి సంచికలో వెల్లడిస్తాం.

### వాగు ఇసుకనీ యదేచ్ఛగా వాడారా

ఆ రూ.30కోట్ల భవన నిర్మాణంలో చాలావరకూ వాగుల్లోని ఇసుకని కూడా వినియోగించినట్లు తెలుస్తున్నది. స్థానిక గల్లీ లీడర్లే దీనికీ సారథ్యం బాధ్యతలు వహించారట.

ఇప్పటికీ స్పాట్‌లో అదే క్యాటగిరి శాండ్ ఉన్నదా అనే అనుమానాలున్నాయి. ఐతే కాంక్రీట్ పనులు పూర్తి చేసినా కూడా క్వాలిటీ కంట్రోల్ వారికి అది వాగుదా లేక గోదారిదా అనేది తేల్చడం పెద్ద కష్టమేం కాదు. అందుకు ఫోరెన్సిక్ పరీక్ష లు, అలానే ఫొటోగ్రాఫిక్ ఎనాలిసిస్ వంటి సాంకేతిక మార్గాలు అందుబాటులో ఉన్నాయి. రేణువుల సమీక్ష ద్వారా అది ఏరకమైన ఇసుకనో చెప్పవచ్చు. క్రమేపీ అశ్వారావుపేటలో రూ.కోట్లతో నడుస్తున్న నిర్మాణాల విషయంలో కాంట్రాక్టర్లు అంతవరకూ తెచ్చుకుంటారు. ప్రతీదీ అసమ్మతి అబ్జర్వేషన్లో ఉంది. రేపటినుంచీ మరిన్ని ఆసక్తికర వ్యవహారాలను బయటపెట్టడం జరుగుతుంది.

## సర్పంచ్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం..

**జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:**
హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో జెడ్ .పి .హెచ్. ఎస్. పాఠశాల ఉపాధ్యాయ బృందం శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని సర్పంచ్ కె. మధుసూదన్ ఆధ్వర్యంలో



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మధుసూదన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంక్షేమం కోసం మెరుగైన విద్య తో పాటు పౌష్టికాహారా న్ని ,గుడ్లు, రాగిజావ, ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు అందజేస్తున్నారని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేతిరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అమ్మాయిల కోసం ప్రత్యేకంగా కరాటే శిక్షణను ఇంకా నాణ్యమైన విద్య బోధన ఐ. ఎఫ్. బి. ప్యానెల్ బోర్డు సహాయంతో కంప్యూటర్ విద్యను మొదలైన అన్నింటిని ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్నారని పేర్కొన్నారు. బడి బాటలో భాగం కోరపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని సర్పంచ్ మధుసూదన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులను పి. రాజయ్య, పెండెం శ్రీనివాస్, కుమారస్వామి, విజేందర్ రెడ్డి, క్రాఫ్ట్ టీచర్ శ్రీమాన్, సి .ఆర్ .పి .గుర్రప్పలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణే లక్ష్యం:
## బీజేపీ మండలాధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్

**ప్రభాతవార్త.కమలాపూర్:**
ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఈ నెల 13న 'స్వచ్ఛ పాఠశాల' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం భీంపల్లి గ్రామంలో టిఫిన్ బైఠక్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కమలాపూర్ మండల ఇన్‌ఛార్జ్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి ఆకుల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడిన బీజేపీ మండలాధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్, నేడు కమలాపూర్ మండలంలోని ప్రతి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలంతా ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు. నేటి ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని, రాబోయే తరాలకు మెరుగైన భవిష్యత్తును అందించేందుకు ఇవి కీలకమని తెలిపారు.అదేవిధంగా ఈ నెల 16న మండలంలోని అన్ని గ్రామాల్లో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి ప్రతి ఇంటిని సందర్శించాలని సూచించారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని తల్లిదండ్రులకు వివరించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ రెండు కార్యక్రమాలను విజయవంతం చేసి, ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యాన్ని గుర్తించి పిల్లలను అక్కడ చేర్పిస్తే మన ఊరి 'మన బడి'ని మనమే కాపాడుకున్న వాళ్లమవుతామని శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు భూపతి ప్రవీణ్, ఎగ్గోజు శ్రీనివాస్, సముద్రాల మొగిలి, మాజీ సర్పంచ్ రాంపురం రమేష్, మహారాజు జగన్నాథం, తోట శ్రీకాంత్, తోట రాంప్రసాద్, కురుమళ్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లందకుంట మండల శాఖ ఆధ్వర్యంలో టిఫిన్ బైఠక్..
## మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి

**ఇల్లందుకుంట, ప్రభాతవార్త:**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆదేశానుసారం శుక్రవారం భారతీయ జనతా పార్టీ ఇల్లందకుంట మండల శాఖ ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల కేంద్రం లో టిఫిన్ బైఠక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా నాయకులు సంపెల్లి సంపత్ రావ్ పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలకు



దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ నిర్వహించనున్న స్వచ్ పాఠశాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పాఠశాలల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, విద్యార్థులకు స్వచ్ఛమైన మరియు ఆరోగ్యకరమైన విద్యా వాతావరణం కల్పించడం సమాజం యొక్క బాధ్యత అని అన్నారు. స్థానిక ప్రజలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసి, పాఠశాలల పరిశుభ్రత మరియు అభివృద్ధి కోసం స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. సమాజంలోని ప్రతి వ్యక్తి పాఠశాలల పట్ల బాధ్యతతో వ్యవహరిస్తే భావితరాలకు మెరుగైన విద్యా వాతావరణం అందించగలమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి గుత్తికొండ రాంబాబు, ఉప్పుల రమేష్, ఇంగ్లే ప్రభాకర్, కంకణాల సురేందర్ రెడ్డి, తాళ్ల లావణ్య, సామ కర్ణాకర్ రెడ్డి, చింతల ఐలయ్య, అసాల సుధాకర్, మురహరి గోపాల్, రావుల విజయ్ బాబు, మట్ట పవన్ రెడ్డి, తాళ్ల పాపిరెడ్డి, చదువు సాయిరెడ్డి, జంగం సమ్మయ్య, ఇంగ్లే రమేష్, జిల్లెల్ల శ్రీపాల్ రెడ్డి, కమ్మగోని అజయ్, చెవుల దేవేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం మెంబర్ గా రమేష్ కు ఘన సన్మానం..

**జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త**
హుజరాబాద్ పట్టణంలోని స్థానిక టాప్ రా కార్యాలయంలో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం మెంబెర్ గా నియమింపబడిన సబ్బని రమేష్ ను పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ తెలంగాణ ఫిలిం అసోసియేషన్ స్టేట్ ఆర్గనైజర్ సందెల వెంకన్న లు మాట్లాడుతూ హుజురాబాద్ పద్మశాలి ముద్దుబిడ్డ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం సర్టిఫికెట్ పొందడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. సభ్యుని రమేష్ గత 20 సంవత్సరాలుగా బిజెపి పార్టీకి కృషి చేస్తున్న ఫలితంగా వారికి ఈ పదవి లభించడం పట్ల హుజురాబాద్ కు గర్వకారణమని, వారి నియామకం వలన హుజురాబాద్ కీర్తి పతాకం రాష్ట్రస్థాయిలో ఎగరవేయడం పట్ల గర్వంగా ఉందని తెలిపారు. ఇకముందు రమేష్ ఇంతకన్నా రెట్టింపు ఉత్సాహంతో పార్టీతో పాటు సమాజానికి సేవ చేస్తూ అదే విధంగా ఫిలిం బోర్డు మెంబర్గా మంచి చిత్రాలను ఆదరణ లభించేటట్టుగా చూడవలసిన బాధ్యత వారి పైన ఉందని, ఫిలిం బోర్డు సెన్సార్ సభ్యుడిగా ఉత్తమ గుర్తింపు పొందాలని ఆకాంక్షి స్తునట్లు పద్మశాలి సంఘం కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు సబ్బని రాజేందర్, బీసీఆజాది ఫెడరేషన్ అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, రిటైర్డ్ ఆర్టీసీ ఎంప్లాయిస్ అధ్యక్షుడు హుజరాబాద్ డివిజన్ మార్త రవీందర్, మండల వీరస్వామి, కుడికాల ప్రభాకర్, గాలి సమ్మయ్య, తాటిపాముల దేవేందర్, కెఆర్ బిక్షపతిలతో పాటు పలువురు పాల్గొన్నారు.






## రేషన్ బియ్యం పట్టివేత

**దమ్మపేట రూరల్ జూన్ 12 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని నాయుడుపేట గ్రామంలో అక్రమంగా నిల్వచేసిన రేషన్ బియ్యం పోలీసులు శుక్రవారం ఉదయం పట్టుకున్నారు. ఎస్సై రాజేష్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం నాయుడుపేటకు చెందిన జింగాల సత్యనారాయణ ఇంటి పరిసర ప్రాంతాలలో రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ చేశాడని నమ్మదగిన సమాచారంతో దాడి చేసి ఎనిమిది క్వింటాల రైస్ ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ షాక్ గురై వ్యక్తి మృతి.

**పినపాక,ప్రభాత వార్త,జూన్ 12.**
విద్యుత్ షాక్ గురై వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. మండల పరిధిలోని మల్లారం పంచాయతీ చిన రాజుపేట గ్రామానికి చెందిన పోలిబోయిన పొట్టయ్య (70) తన ఇంటిలో అమర్చిన విద్యుత్ వైరు తెగిన విషయం గమనించకపోవడంతో మరో ఐరన్ తీగ కు విద్యుత్ సరఫరా జరిగి పొట్టయ్య షార్ట్ సర్క్యూట్ కు గురయ్యాడు.ఆ సమయంలో ఎవరూ గమనించ పోవడంతో



అక్కడికక్కడే మృతి చెందాడు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఇ బయ్యారం ఎస్సై సురేష్,విద్యుత్ శాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలను సేకరించారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపార్దు

## బిజెపి యువ మోర్చా పట్టణ కమిటీ ఎన్నిక...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**
బిజెపి యువ మోర్చా జమ్మికుంట పట్టణ కమిటీ ఎన్నిక బీజేపీ యువ మోర్చా జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు తూర్పాటి శంకర్ ఆధ్వర్యంలో పూర్తి కమిటిని శుక్రవారం ఎన్నుకొని ప్రకటించారు. బీజేవైఎం ఉపాధ్యక్షులుగా ప్రతాప్ వినయ్, పోడేటి అనిల్, బోనగిరి ప్రణీత్, ఎండి సాధిక్ పాష. ప్రధాన కార్యదర్శిలుగా పనికారి రమేష్, పసునూరి శివ నాగరాజు, కార్యదర్శులుగా లకిడి రాజు, క్నొకటి అజయ్, పంజాల అనిల్, నిడికొండ సచిన్. కోశాధికారిగా చందా సంతోష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు హాజరై నూతనంగా ఎన్నికైన యువమోర్చా పట్టణ కమిటీని అభినందించారు. ఈ సందర్భంగా కుల కాని రాజు మాట్లాడుతూ యువ మోర్చా అధ్యక్షులు తూర్పాటి శంకర్ ఆధ్వర్యంలో పట్టణ కమిటీ సభ్యులు పార్టీని ప్రజల్లోకి విద్యార్థుల సమస్యలపై పరిష్కారానికి ముందుండాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువ మోర్చా కార్యకర్తలు ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి మార్కెట్ యార్డ్ కు వరుసగా మూడు రోజులు సెలవులు...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**
జమ్మికుంట పత్తి మార్కెట్ యార్డుకు మూడు రోజులు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్నసదానందం ఒక ప్రకటనలో తెలిపారు. 13న శనివారము రోజున వారాంతపు మార్కెట్ యార్డు కు సెలవు.14న ఆదివారము రోజున మార్కెట్ కు సాధారణ సెలవు.15నసోమవారము రోజున అమావాస్య సందర్భముగా మార్కెట్ కు సెలవు" ప్రకటించినట్లు ఆమె తెలిపారు.ఈ సందర్భములను పురస్కరించుకొని శనివారము మొదలుకొని సోమవారము వరకు వరుసగా మూడు రోజుల పాటు మార్కెట్ యార్డు బందు ఉండగలదు.తిరిగి 16న మంగళవారము రోజున మార్కెట్ పున: ప్రారంభమగుననీ కావున పై విషయమును రైతు సోదరులు గమనించి తమ వ్యవసాయ ఉత్పత్తులను పైన తెలిపిన సెలవు రోజులలో తమ సరుకులను మార్కెట్ యార్డుకు తరలించవద్దని కోరారు

# నర్సాపురం హైస్కూల్లో అడ్మిషన్లు ప్రారంభం

**- ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు**

**- పాఠశాల హెచ్ఎం బెక్కంటి శ్రీనివాసరావు**

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

దుమ్ముగూడెం మండలం నర్సాపురం గ్రామం లోని సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో 6వ తరగతి నుండి 10 వ తరగతి వరకు ఇంగ్లీష్ మరియు తెలుగు మీడియం లలో అడ్మిషన్ లు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో చదవడం పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు పునాది రాళ్లు అని బెక్కంటి అన్నారుపాఠశాలలో గత రెండు సంవత్సరాలనుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలో వంద శాతం ఫలితాలు సాధించటమే కాకుండా ఈ సంవత్సరము 542 మార్కులతో మండల మరియు నియోజకవర్గ స్థాయిలో టాపర్ గా మరియు 500 పైన మార్కులు 16 మంది విద్యార్థులు సాదించారని, ఈ పాఠశాల నుండి త్రిబుల్ ఐటీ బాసర లో సీట్లు సాధించటమే కాకుండా ఈ సంవత్సరంలో సంవత్సరము ముగ్గురు విద్యార్థులు ఎన్ ఎం ఎం ఎస్2025 లో జాతీయస్థాయిలో కూడా స్కాలర్ షిప్ సాధించటం జరిగింది అని ప్రైవేట్ పాఠశాలలకు తీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన విద్య సదుపాయాలు విద్యార్థులకు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు పాఠశాలలోని వసతుల గురించి తెలియచేస్తూ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన, నాణ్యమైన రుచికరమైన భోజనం రాగి జావా ఉడికించిన కోడిగుడ్లు పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం ప్రభుత్వం అందించడం జరుగుతుందని వీటితోపాటు కంప్యూటర్ విద్య, డిజిటల్ తరగతుల నిర్వహణ అన్ని వనరులతో లైబ్రరీ, సైన్స్ ల్యాబ్ వంటి వసతులు కల్పించబడుతున్నాయని తెలియచేసారుఅంతే కాకుండా ప్రతి విద్యార్థికి ఉచితంగా రెండు జతల స్కూల్ యూనిఫామ్ బూట్లు బెల్టు స్కూల్ బ్యాగు నోట్ పుస్తకాలు పాఠ్య పుస్తకాలు ఉచితంగా అందించబడతాయని విశాలమైన పాఠశాల ఆవరణ ఆట స్థలం విద్యార్థిని విద్యార్థులకు వేరువేరుగా మరుగుదొడ్ల సదుపాయం మొదలైన వసతులు కల్పిస్తున్నామని తెలియచేశారు ప్రవేశాలు పొందే విద్యార్థులు టీసి, స్టడీ సెర్టిఫికెట్ తల్లిదండ్రుల ఆధార్ కార్డుతీసుకురావాలని కోరారు చుట్టుప్రక్కల గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.






## భద్రాచలంలో యువకుడు అదృశ్యం

భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని అంబా సత్రం వీధికి చెందిన యనగంటి నాగార్జున అనే 17 సంవత్సరాలు గల విద్యార్థి గురువారం నుంచి కనిపించకుండా పోయినట్లు స్థానిక ఎస్సై రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసులు మరియు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... వెంకటేశ్వర్లు కుమారుడైన నాగార్జున, స్థానికంగా ఉండే తన చిన్నమ్మ యనుగంటి కుమారి వద్దే ఉంటూ పెరిగాడు. ఎనిమిదో తరగతి వరకు చదివి మధ్యలోనే చదువు మానేసిన నాగార్జున, పిన్నికి సహాయంగా ఆమె కిరాణా షాపులోనే పనిచేస్తున్నాడు. ప్రతిరోజూ ఉదయం షాపును తెరిచే అలవాటున్న నాగార్జున, ఎప్పటిలాగే జూన్ 11వ తేదీన ఉదయం 5 గంటల ప్రాంతంలో కిరాణా కొట్టు తెరవడానికి వెళ్లాడు. అయితే ఆ తర్వాత అతను తిరిగి రాకుండా ఎటో వెళ్లిపోయాడు.నాగార్జున గత వారం రోజులుగా



మానసిక స్థిరత్వం లేనట్లుగా ప్రవర్తిస్తున్నాడని, తనలో తానే మాట్లాడుకుంటూ, నవ్వుకుంటూ ఉంటున్నాడని కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు భద్రాచలం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టి, విచారణ జరుపుతున్నారు. యువకుడి ఆచూకీ తెలిసిన వారు స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని లేదా 87126 82160 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

## నేటి నుంచి ఫారం - 16 పంపిణీ

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు 20252026 ఆర్థిక సంవత్సరానికి గానూ తమ పెన్షన్ నుండి మినహాయించిన ఆదాయపు పన్ను (ఇన్‌కమ్ టాక్స్) వివరాలతో కూడిన ఫారం16లను శనివారం నుండి పంపిణీ చేయనున్నట్లు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాచలం సబ్ ట్రెజరీ కార్యాలయం నుండి సేకరించిన ఈ ఫారం16లను విశ్రాంత ఉద్యోగుల సౌకర్యార్థం సంఘం కార్యాలయం వద్ద సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు.20262027 అసెస్మెంట్ ఇయర్‌కు సంబంధించి ఇన్‌కమ్ టాక్స్ రిటర్న్లు సబ్మిట్ చేయడానికి, ఈఫైలింగ్ చేసుకోవడానికి ఈ ఫారం16 ఎంతో అవసరమని ప్రతినిధులు గుర్తు చేశారు. కావున, భద్రాచలం సబ్ ట్రెజరీ పరిధిలోని




పెన్షనర్లు అందరూశనివారం సంఘం కార్యాలయానికి విచ్చేసి, తమ తమ ఫారం16లను సరిచూసుకొని తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రకటన విడుదల చేసిన వారిలో గౌరవ అధ్యక్షుడు చంద్ర సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి కేఎస్ఎల్వి ప్రసాద్, కోశాధికారి కృష్ణమూర్తి ఉన్నారు.

## డా.యం.వి.కోటిరెడ్డి సేవలు ప్రశంసనీయం

**- ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

భద్రాచలం ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని మారుతి నర్సింగ్ కళాశాలలో శుక్రవారం డా.యం. వి. కోటిరెడ్డి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిదిగా పాల్గొన్న భద్రాచలం శాసన సభ్యులు డా.తెల్లం వెంకట్రావు పాల్గొని డా.యం. వి. కోటిరెడ్డి సేవలను ప్రశంసించి, అభినందించారు.డా.యం.వి.కోటిరెడ్డి 30 సంవత్సరాలు ఏజన్సీ ప్రాంతంలో నిరుపేద ఆదివాసీ గిరిజనులకు అత్యుత్తమమైన వైద్య సేవలు అందించారని,వీరి వలన ఎంతో మంది ప్రాణాపాయ స్తితి నుండి కోలుకున్నారని అన్నారు. పినపాక, జానంపేట, చింతూరు, భద్రాచల ప్రాంతాల్లో వైద్యసేలందిస్తూ ఆయా ప్రాంతాల్లోని పేద ప్రజల ఆధారాభిమానాలు చూరగొన్నారని వారు తెలిపారు. అలాగే భద్రాచలం ఏరియా ఆసుపత్రిని 200 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దడంలో ఎంతో కృషి చేశారని కొనియాడారు. చింతూరు ఏరియా ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా చేసిన ఘనత డా.యం. వి. కోటిరెడ్డికే దక్కుతుందని వారు తెలిపారు.అనంతరం అదనపు జిల్లా వైద్యశాఖ ఆరోగ్యశాఖ అధికారి డా. డి. సైదులు డా.యం.వి.కోటిరెడ్డి పేద ప్రజలకు ఆధునికమైన వైద్యసేవలు,




ఎనస్తీసియా, జనరల్ సర్జరీ, కాన్పుల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సేవలందించారని తెలిపారు. తదుపరి డా.ఎస్.ఎల్.కాంతారావు సెక్రటరీ మరియు కరస్పాండెంట్ మాట్లాడుతూ...యం. వి. కోటిరెడ్డి పదవీ విరమణ పొందిన తరువాత కూడా ఏజన్సీ ప్రాంత ప్రజలకు తన సేవలు క్రియాశీలకంగా కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డా.వై. రాజశేఖర్ రెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ ఏరియా ఆసుపత్రి భద్రాచలం, డా.బి. సుబ్బరాజు మారుతి నర్సింగ్ కళాశాల చైర్మన్, డా.ఎ. మోహన్రావు, డా.రమేష్ చంద్ర, డా.జి.వి.వి. సుదర్శన్, డా.జయభారతి, డా.పి.రాజశేఖర్, ఎన్.ఎన్.వి. రామారావు, డా.బి. సీతారామరాజు, జి. రాజారెడ్డి, పి. రమేష్, ఎ.జగదీష్, చావా లక్ష్మీ నారాయణ, జి.వెంకటాచారి, డా.రమేష్ చంద్ర, లయన్ సిద్ధారెడ్డి, డా.భాను ప్రసాద్, మారుతి కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రమణీయంగా సీతారాముల కళ్యాణం

భద్రాచలం కల్చరల్,ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం రమణీయంగా సాగింది. అర్చక స్వాములు వేకువ జామునే దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నదీ నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులకు అభిషేకాన్ని నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్ర మాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులలో శ్రీస్వామి వారిని ఆవాహనం చేసి భక్తుల జయ జయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహా సంక ల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తజనులంతా కళ్ళార్పకుండా చూస్తూ తరలించారు. కళ్యాణంలో పాల్గొన్న వారికి దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## పోలీస్ అభ్యర్థుల వయోపరిమితి పెంచాలి

**- పొదెం వీరయ్యకు వినతిపత్రం**

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ నియామకాల కోసం ఎంతో కాలంగా ఎదురుచూస్తూ, సిద్ధమవుతున్న నిరుద్యోగ అభ్యర్థులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శుక్రవారం తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టిఎఫ్డీసీ ) చైర్మన్ పొదెం వీరయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిరుద్యోగ అభ్యర్థులు మాట్లాడుతూ.. గతంలో నియామక ప్రక్రియల్లో జరిగిన ఆలస్యం, కోవిడ్19 మహమ్మారి ప్రభావం, మరియు ఇతర సాంకేతిక కారణాల వల్ల వేలాది మంది యువతీ యువకులు విలువైన ఉద్యోగ అవకాశాలను, వయస్సు దాటిపోవడం వల్ల కోల్పోయే ప్రమాదంలో పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల గరిష్ట వయోపరిమితిని 36 సంవత్సరాలకు పెంచాలని సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై) అభ్యర్థుల వయోపరిమితిని 37 సంవత్సరాలకు పెంచి నిరుద్యోగులకు న్యాయం చేయాలని, దాదాపు 20,000 పోస్టులతో కూడిన కొత్త పోలీస్ నియామక నోటిఫికేషన్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమే సానుకూలంగా స్పందించిన పొదెం వీరయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్తానని,నిరుద్యోగులకు ప్రభుత్వం నుండి పూర్తి న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా అభ్యర్థులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు పోలీస్ ఉద్యోగార్థులు, నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.



# మెప్మాలో మహా మాయాజాలం..!

**మింగిన నిధులను కక్కించేనా..?**

**స్త్రీనిధి రుణాల పేరిట కోట్ల కుంభకోణం బట్టబయలు**

**తవ్విన కొద్దీ బయటపడుతున్న అక్రమాలు..**

**అధికార యంత్రాంగంలో కలకలం**

**లబ్ధిదారులకు తెలియకుండానే రుణాలు..**

**పోర్టల్‌లో లేని పేర్లకూ నిధులు..!**

**మెప్మా, బ్యాంకు సిబ్బంది పాత్రపై అనుమానాలు..**

**జిల్లా వ్యాప్తంగా విచారణకు రంగం సిద్ధం**

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త :**

మహిళా సంఘాల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీనిధి పథకం యాదాద్రి భువనగిరి జిల్లాలో భారీ కుంభకోణానికి వేదికగా మారిందా..? కోట్లాది రూపాయల ప్రజాధనం కొందరి చేతుల్లోకి వెళ్లిపోయిందా..? భువనగిరి కేంద్రంగా వెలుగులోకి వస్తున్న పరిణామాలు చూస్తే ఇదే అనుమానం వ్యక్తమవుతోంది. మొదట చిన్నపాటి అక్రమాలుగా భావించిన వ్యవహారం ఇప్పుడు కోట్ల రూపాయల స్థాయి ఆర్థిక దోపిడీగా మారినట్లు ప్రాథమిక విచారణలో తేలుతున్న సంకేతాలు అధికార వర్గాలను ఉలిక్కిపడేలా చేస్తున్నాయి. భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోనే సుమారు రూ.7.50 కోట్లకు పైగా స్త్రీనిధి రుణాల దుర్వినియోగం జరిగినట్లు విచారణలో బయటపడినట్లు విశ్వసనీయ సమాచారం. రుణాల మంజూరు, లబ్ధిదారుల ఎంపిక, బ్యాంకు లావాదేవీలు, గ్రౌండింగ్ నివేదికలు, పోర్టల్ నమోదు వివరాలను పరిశీలిస్తున్న కొద్దీ కొత్త కొత్త అక్రమాల పొరలు బయటపడుతున్నాయని తెలుస్తోంది.

**లబ్ధిదారులకు తెలియకుండానే లక్షల రుణాలు..!..**

ఈ కుంభకోణంలో అత్యంత సంచలన అంశం ఏమిటంటే.. కొందరు మహిళల పేర్లపై లక్షల రూపాయల రుణాలు మంజూరైనా ఆవిషయంవారికితెలియకపోవడం, విచారణలో భాగంగా పలువురు మహిళలను అధికారులు ప్రశ్నించగా తమ పేర్లపై రుణాలు తీసుకున్నారన్న విషయమే తమకు తెలియదని చెప్పినట్లు సమాచారం. ఆధార్ కార్డులు, వ్యక్తిగత పత్రాలు, సంతకాల దుర్వినియోగంతో నకిలీ దరఖాస్తులు రూపొందించి రుణాలు మంజూరు చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఎంసీపీ పోర్టల్‌లో పేర్లు లేవు.. కానీ రుణాలు ఉన్నాయి..!..

.విచారణలో మరింత సంచలనం రేపుతున్న అంశం ఎంసీపీ పోర్టల్‌లో నమోదు కాని లబ్ధిదారుల పేర్లపై కూడా రుణాలు విడుదలైనట్లు బయటపడుతున్న సమాచారం. సాధారణంగా పోర్టల్‌లో నమోదు, ధృవీకరణ, అర్హత నిర్ధారణ పూర్తయిన తర్వాతే రుణాలు మంజూరు కావాల్సి ఉంటుంది. అయితే పోర్టల్‌లో ఆనవాళ్లు లేకుండానే నిధులు విడుదల కావడం వెనుక ఎవరున్నారనే ప్రశ్న ఇప్పుడు అధికార యంత్రాంగాన్ని వేధిస్తోంది.

**మెప్మా అధికారుల పాత్రపై ముసురుతున్న అనుమానాలు..**

.స్త్రీనిధి రుణాల దరఖాస్తు నుంచి గ్రౌండింగ్ వరకు ప్రతి దశలో పర్యవేక్షణ బాధ్యత మెప్మా అధికారులదే. అలాంటప్పుడు కోట్ల రూపాయల అక్రమాలు జరిగినా గుర్తించకపోవడం తీవ్ర అనుమానాలకు తావిస్తోంది. కొందరు అధికారుల నిరక్ష     ్యమ్లా..? లేక వ్యవస్థీకృతంగా జరిగిన అక్రమాలకు వారి ప్రమేయం ఉందా..? అనే కోణంలో ఉన్నతాధికారులు దర్యాప్తు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది.

బ్యాంకు సిబ్బంది సహకారం లేకుండా సాధ్యమేనా..?...

రుణాల మంజూరు ప్రక్రియలో బ్యాంకుల పాత్ర కూడా కీలకం. లబ్ధిదారుల ధృవీకరణ, ఖాతాల పరిశీలన, ఫీల్డ్ వెరిఫికేషన్ అనంతరమే నిధులు విడుదల కావాల్సి ఉంటుంది. కానీ నిబంధనలను పక్కనపెట్టి భారీ మొత్తాలు విడుదలైనట్లు ఆరోపణలు రావడంతో సంబంధిత బ్యాంకు అధికారులు, ఫీల్డ్ సిబ్బంది, మధ్యవర్తుల పాత్రపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విచారణలో ఈ కోణం కీలకంగా మారింది.

**మూడు సంవత్సరాల రికార్డులపై ప్రత్యేక దృష్టి...**

భువనగిరిలో వెలుగులోకి వచ్చిన అక్రమాలు మంచుకొండలో పైభాగమేనన్న అభిప్రాయం అధికార వర్గాల్లో వ్యక్తమవుతోంది. జిల్లాలోని ఇతర మున్సిపాలిటీల్లో గత మూడు సంవత్సరాలుగా మంజూరైన స్త్రీనిధి రుణాలపై కూడా సమగ్ర పరిశీలన చేపట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ విచారణ జిల్లా వ్యాప్తంగా విస్తరితే అక్రమాల పరిమాణం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. అదనపు కలెక్టర్ రంగంలోకి.. ప్రత్యేక బృందం ఏర్పాటు..నిధుల దుర్వినియోగంపై వచ్చిన ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్‌రావు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిసింది. అక్రమాలకు పాల్పడిన వారు ఎంతటి స్థాయిలో ఉన్నా ఉపేక్షి     ంచబోమన్న సంకేతాలు అధికార వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. ప్రత్యేక బృందం ద్వారా లబ్ధిదారుల వివరాలు, బ్యాంకు స్టేట్‌మెంట్లు, డిజిటల్ రికార్డులు, గ్రౌండింగ్ నివేదికలు, పోర్టల్ డేటాను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం.

**ఆధారాలు చెరిపేయాలనే యత్నాలు..?..**

.విచారణ ముమ్మరం కావడంతో కొందరు సంబంధిత రికార్డులను సవరించేందుకు, డాక్యుమెంట్లను మాయం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ప్రచారం సాగుతోంది. అయితే ఇప్పటికే కీలక పత్రాలు, డిజిటల్ ఆధారాలు అధికారుల చేతికి చేరినట్లు తెలుస్తోంది. బ్యాంకు లావాదేవీలు, పోర్టల్ ఎంట్రీలు, ఫీల్డ్ వెరిఫికేషన్ నివేదికల ఆధారంగా అసలు నిందితుల గుర్తింపుపై అధికారులు దృష్టి సారించారు. రికవరీతో పాటు క్రిమినల్ కేసులా..?...దుర్వినియోగమైన ప్రభుత్వ నిధులను సంబంధిత వ్యక్తుల నుంచి వసూలు చేయడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేసే అవకాశాలు కూడా ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వ పథకాల నిధులను పక్కదారి పట్టించిన వారిపై కఠిన చర్యలు తప్పవని అధికార వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఉత్కంఠ. మహిళల అభివృద్ధి కోసం ఉద్దేశించిన స్త్రీనిధి పథకం పేరుతో కోట్లాది రూపాయలు మాయమైనాయన్న ఆరోపణలు జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపుతున్నాయి. విచారణ పూర్తయితే మరిన్ని పెద్ద పేర్లు వెలుగులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం అందరి దృష్టి విచారణ నివేదికపైనే ఉంది. మెప్మాలో అసలు ఏం జరిగింది..? కోట్లాది రూపాయల ప్రజాధనం ఎవరి చేతుల్లోకి వెళ్లింది..? మింగిన నిధులను అధికారులు నిజంగానే కక్కిస్తారా..? లేక ఈ వ్యవహారం కూడా కాలగర్భంలో కలిసిపోతుందా..? అన్న ప్రశ్నలకు సమాధానం రానున్న రోజుల్లో తేలనుంది.

# సాగర్ సందర్శించిన ట్రైనీ ఐఏఎస్ ల బృందం

**నాగార్జునసాగర్, ప్రభాతవా ర్త జూన్,12:**

అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను శుక్రవారం ట్రైనీ ఐఏఎస్ ల బృందం సందర్శించింది. తెలంగాణ దర్శన్ లో భాగంగా నాగార్జునసాగర్ లోని తెలంగాణ టూరిజం విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న ఈ బృందానికి మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వీరు నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్ ను,



బుద్ధవనాన్ని సందర్శించారు. బుద్ధవనం సందర్శనలో భాగంగా బుద్ధ చరిత వనం, జాతకవనం, ధ్యానవనం,స్తూపవనాలను సందర్శించి మహాస్థూపం సమావేశ మందిరంలో బుద్ధవనం విశేషాలు తెలిపే లఘు చిత్రాన్ని వీక్షించారు. మహాస్తూపం లోని ధ్యాన మందిరంలో వీరిచే బుద్దవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన బుద్ధ జ్యోతులను వెలిగింపజేపించి బుద్దవనం కండువాలతో, బ్రోచర్లతో సత్కరించారు. 2025 బ్యాచ్ కు సంబంధించిన ఐఏఎస్ అధికారులు శ్రీకాంత్ రెడ్డి, సాయి శివాని, పారస్ కుమార్లు తెలంగాణ రాష్ట్రానికి కేటాయించబడ్డారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో ఏప్రిల్ 29 నుండి జూన్ 14వ తేదీ వరకు శిక్షణ పొందుతున్నారు. దీనిలో భాగంగా ఈనెల 5వ తేదీ నుండి 12వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రంలోని పలు పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం నాగార్జునసాగర్ ను సందర్శించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ ప్రాజెక్టు వివరాలను, బుద్ధవనం విశేషాలను వివరించారు. వీటితోపాటు పెద్దవూర తాసిల్దార్ కాసిం, ప్రోటోకాల్ ఆఫీసర్ దండ శ్రీనివాస్ రెడ్డి, సాగర్ ఎస్ ఐ సతీష్, సాగర్ డ్యామ్ జె ఇ విజయ్, ఎస్ పి ఎఫ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్ ఐ రఘు తదితరులు ఉన్నారు.

# సంగీత ప్రియులను అలరించిన త్రీయరీ లైవ్ బ్రాండ్

**హాలియా, ప్రభాతవార్త, జూన్ 12:**

హాలియా మున్సిపాలిటీలోని టైం పాఠశాల ఆవరణలో డాక్టర్ నులక రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన "త్రియారీ లైవ్ బ్యాండ్స్ మ్యూజిక్ షో సంగీత ప్రియులను విశేషంగా ఆకట్టుకుంది. ముఖ్యంగా హాలియాకు చెందిన యువ సింగర్ చెన్ను అఖిలేశ్వర్ రెడ్డి తన స్వగ్రామంలో ప్రత్యక్ష ప్రదర్శన ఇవ్వడంతో కార్యక్రమం మరింత ప్రత్యేకత సంతరించుకుంది. "యానిమల్స్ ఫేమ్ త్రియారీ లైవ్ బ్యాండ్ ప్రదర్శించిన పాటలు, సంగీత విన్యాసాలు ప్రేక్షకులను అలరించగా, ఎనర్జిటిక్ బీట్స్‌కు యువత ఉత్సాహంగా డ్యాన్సులు చేస్తూ కార్యక్రమాన్ని హోరెత్తించారు. సంగీతం, వినోదం, భావోద్వేగాలు కలగలిసిన ఈ కార్యక్రమానికి హాలియా పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సింగర్ చెన్ను అఖిలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ "నేను హాలియాలో పుట్టి పెరిగాను, ఇక్కడే చదువుకున్నాను, పుట్టిన ఊరిలోనే ప్రదర్శన ఇవ్వడం మాటల్లో చెప్పలేని అనుభూతి. ఈ నేల నాకు సంగీతాన్ని నేర్పింది, పొలాల రాగాలు, గాలి గుసగుసలు, ఇక్కడి ప్రజల ప్రేమ నా



సంగీత ప్రయాణానికి బలాన్నిచ్చాయి అని భావోద్వేగంగా పేర్కొన్నారు. పల్లెటూరిలో పుట్టి, పట్టణంలో జీవిస్తూ మళ్లీ స్వగ్రామానికి వచ్చి తన కళను ప్రదర్శించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. తన జీవితంలో ఒక్కసారి మాత్రమే వచ్చే ఈ ప్రత్యేక క్షణాన్ని అందించిన త్రియారీ బృందానికి, కార్యక్రమ నిర్వాహకుడు డాక్టర్ నులక రవీందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నిర్వాహకులు డాక్టర్ నూలక రవీందర్ రెడ్డి మాట్లాడుతూ భారీ స్పందన మధ్య విజయవంతంగా ముగిసిన ఈ మ్యూజిక్ షో హాలియా చరిత్రలో మరపురాని సంగీత వేడుకగా నిలిచిపోయిందన్నారు. ఈ ప్రాంత వాసి అఖిలేశ్వర్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని అనేక మంది సింగర్లకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మంద నరేందర్ రెడ్డి, కత్తి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు చెక్..

**చేతి సంచుల వినియోగం పెంచాలి.**

**సూర్యాపేట, జూన్ 12 (ప్రభాతవార్త):**

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణహిత జీవన విధానాలను అలవాటు చేసుకోవాలని సూర్యాపేట మున్సిపల్ ఛైర్మన్ మొరిశెట్టి నివేదిత, మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. హన్మంత రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) నల్గొండ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో"సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు నో చెప్పండి – గుడ్డ, జనపనార సంచుల వినియోగాన్ని ప్రోత్సహించండి" అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్, కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల నేల, నీరు, గాలి కాలుష్యం పెరుగుతోందని, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రజల్లో అవగాహనతో పాటు అలవాట్ల మార్పు అవసరమని తెలిపారు. ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా గుడ్డ,జనపనార సంచుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణకు తగ్గింపు,పునర్వినియోగం, పునఃచక్రీకరణ వంటి చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. సదస్సులో వాయు, జల, నేల కాలుష్యాలపై అవగాహన కల్పించగా, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయ ఉత్పత్తులతో ప్రత్యేక ప్రదర్శన స్టాల్ ఏర్పాటు చేశారు. అనంతరం పాల్గొన్న వారికి గుడ్డ సంచులు పంపిణీ చేయడంతో పాటు పట్టణంలోని పలు ప్రాంతాల్లో సుమారు 500 బట్ట సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ శాస్త్రవేత్త డాక్టర్ పురుషోత్తం రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎం.డి. షఫీ ఉల్లా, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు, వ్యాపారులు, దుకాణదారులు, పాల్గొన్నారు.



# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండండి

**- ఎస్బీఐ రీజినల్ మేనేజర్ పీజీఎన్ శర్మ**

కొత్తగూడెం టౌన్, జూన్ 12 ప్రభాతవార్త: రోజురోజుకు పెరుగుతున్న సైబర్ మోసాలపై వినియోగదారులు ప్రవక్తగా ఉండాలని ఎస్బీఐ రీజినల్ మేనేజర్ పీజీఎన్ శర్మ అన్నారు. పెరుగుతున్న సైబర్ మోసాలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో సైబర్ మోసాల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సురక్షి తమైన డిజిటల్ వ్యవస్థను ప్రోత్సహించేందుకు ఎస్బిఐ గత రెండు సంవత్సరాలుగా ఖాతాదారులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ ఎస్బిఐ ఆధ్వర్యంలో తమ వంతు పాత్ర పోషిస్తున్నామని పేర్కొన్నారు. ఏదైనా సైబర్ మోసం జరిగినట్లయితే మొదటి గంటలోనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేసి వెంటనే ఫిర్యాదు చేయాలని అధికారులు ప్రజలకు సూచించారు త్వరగా ఫిర్యాదు చేయడం వల్ల నష్టపోయిన మొత్తాన్ని తిరిగి పొందే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా, సైబర్ మోసాలకు సంబంధించిన అవగాహన వీడియోలను ప్రదర్శించారు. సైబర్ భద్రతపై సమాచార బ్యానర్లను ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేశారు. పాల్గొన్నవారికి వివిధ




రకాల ఆన్‌లైన్ మోసాలు, నివారణ చర్యలు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలను ఉపయోగించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. బ్యాంకింగ్ పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు, ఏటీఎం కార్డు వివరాలు, వ్యక్తిగత లేదా ఆర్థిక సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని ప్రజలకు సలహా ఇచ్చారు. అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లు, లింక్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన లభించింది. వినియోగదారులలో సురక్షి తమైన డిజిటల్ బ్యాంకింగ్ అలవాట్లను ప్రోత్సహించేందుకు బ్యాంక్ ఇలాంటి అవగాహన కార్యక్రమాలను కొనసాగిస్తుందని వారు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో కొత్తగూడెం ఐదు బ్రాంచ్ లకు చెందిన బ్రాంచ్ మేనేజర్లు, సారపాక బ్రాంచ్, టౌన్ సారపాక బ్రాంచ్, భద్రాచలం బ్రాంచ్, యూబీ రోడ్ బ్రాంచ్, ఐటీడీఏ పిఓ బ్రాంచ్, పాల్వంచ బ్రాంచ్, కిన్నెరసాని బ్రాంచ్, సిల్ బ్రాంచ్, స్థానిక శాఖలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

# బాల కార్మిక నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**- జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్**

కొత్తగూడెం లీగల్, జూన్ 12 ప్రభాతవార్త:




ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మణుగూరు మండలంలోని సీతారాంపురం గ్రామంలో ఉన్న ఇటుక బట్టీల యజమానులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ మాట్లాడుతూ... బాల కార్మిక వ్యవస్థ సమాజ అభివృద్ధికి అడ్డంకిగా మారుతుందని అన్నారు. ప్రతి చిన్నారికి విద్య, ఆరోగ్యం, రక్షణ, గౌరవప్రదమైన బాల్యం పొందే హక్కు ఉందని పేర్కొన్నారు. చిన్నారులను




పనిలో నియమించడం చట్టవిరుద్ధమని, బాల కార్మిక (నిషేధం, నియంత్రణ) చట్టం ప్రకారం బాలలను పనిలో పెట్టుకునే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. అనంతరం సీతారాంపురం గ్రామంలోని ఇటుక బట్టీలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న కార్మికుల పరిస్థితులు, వారి పిల్లల విద్యా స్థితిగతులు, బాల కార్మికులు ఉన్నారా లేదా అనే అంశాలను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఇటుక బట్టీల యజమానులు మరియు నిర్వాహకులు తమ వద్ద ఎట్టి పరిస్థితుల్లోనూ బాల కార్మికులను నియమించకూడదని, కార్మికుల పిల్లలు తప్పనిసరిగా పాఠశాలలకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాల కార్మిక నిర్మూలనలో యజమానులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. బాలల హక్కుల పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం లేబర్ ఆఫీసర్ నాగరాజు, ఇటుక బట్టీల యూనియన్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, సెక్రెటరీ కొండలరావు, ఇటుక బట్టీల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు తరాల "మధుర జ్ఞాపకం"

**- "స్మృతి" వేడుకలో 30 కుటుంబాల రాకతో**

**వెల్లివిరిసిన ఆనందం**

చంద్రుగొండ, ప్రభాతవార్త : ఒక తరం కష్టపడి సంపాదిస్తే...మరో తరం కాపాడుతుంది...ఒక తరం పెంచుతుంది...ఒక తరం ముందుకు తీసుకుపోతుంది...ఈ బంధం తెగకుండా చూసుకునే బాధ్యత తరతరాల కుటుంబానిది... నాలుగు తరాలు ఒకేచోట కలిస్తే ఆ దృశ్యం చూడముచ్చటగా ఉంటుంది... అదే చంద్రుగొండ మండల పరిధిలోని రేపల్లెవా చెందిన మార్తి తిరుపతయ్య... రామలక్ష్మి కుటుంబ దృశ్యం శుక్రవారం పాల్వంచ పెద్దమ్మతల్లి ఆలయం వద్ద ఓ ఫంక్షన్హాల్లో ఆవిష్కృతమైంది. మార్తి తిరపతయ్య, రామలక్ష్మి దంపతులు కాలం చేసి 30 ఏళ్లు గడిచిపోవడం... ఆ తర్వాత కుమారులు వెంకటేశ్వర్లు, మార్తి నాగయ్యలు కూడా చనిపోవడం... వెంకటేశ్వర్లు 16వ వర్ధంతిని పురస్కరించుకుని... మార్తి తిరుపతయ్య..రామలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థ సమ్మేళనంగా భావించి నాలుగు తరాలకు చెందిన కుటుంబంలో కుమారులు, కోడళ్లు, మనుమలు, మనుమరాళ్లు ఇలా మొత్తం



150 మంది స్మృతి సమ్మేళనం నిర్వహించారు. మార్తి నాగరాజు, నాగేంద్రప్రసాద్, జాని, కిస్మత్ రావు, గోతం ముతేష్, ఎనుముల వెంకటేష్లు తరతరాల కుటుంబసభ్యులను ఒక వేదిక మీదకు తీసుకువచ్చేందుకు నిర్వహణ బాధ్యతను తలకెత్తుకుని 30 కుటుంబాల వారంతా ఒక గొడుకు కిందకు వచ్చేలా కష్టపడ్డారు. వర్ధంతి సందర్భంగా అందరూ హాజరనైప్పటికీ నాలుగు తరాలు ఒకేచోట కలిసి చిన్ననాటి స్మృతులు...ముచ్చట్లు చెప్పుకోవడం ఒకింత ఆనందాన్ని కలిగించిందని వారంతా ఉద్వేగంతో పొంగిపోయారు. ఈ వేడుకలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంతో ఆనందంగా గడిపి సహఫంక్తి భోజనం చేయడంతో ఈ వేడుక ముగిసింది.

# వేంసూరు మండలంలో జలగం వెంగళరావు వర్ధంతి వేడుకలు...

వేంసూర్, జూన్ 12, ప్రభాతవార్త: సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా. రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజు అమ్మపాలెం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల. సోమిరెడ్డి, అమ్మపాలెం సర్పంచ్ పెద్ద గౌండ్ల ప్రసన్న ధర్మారావు, ఉప సర్పంచ్ చెన్నారెడ్డి, నాయకులు పుచ్చకాయల కాంతారెడ్డి, బుడగన పోయిన సత్యం, లోకా కృష్ణ, రేసు వెంకటేశ్వరావు, నందిగం రాంబాబు,



బాజఎాడ్ వెంకటేశ్వరరావు, బుడగనబోయిన పుల్లారావు, బుడగన బోయిన వెంకటేశ్వరరావు, పలువురు మహిళలు గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.




# పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకం

**- 13న రుద్రహోమం, శనిశ్వరునికి తైలాభిషేకం**

పాల్వంచ టౌన్, జూన్ 12, ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో అమ్మవారికి శుక్రవారం వైభవంగా పంచామృతాభిషేకం నిర్వహించారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా జన్మస్థలంలో ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మేళతాళాల నడుమ దేవాలయంలోని మూలవిరాట్టుకు పంచామృతాభిషేకం, పంచహారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనం అందించి శేషవస్త్ర ప్రసాదం సమర్పించారు. కార్యక్రమంలో భక్తులు, అర్చకులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలోని శ్రీ అన్నపూర్ణాదేవి సమేత కాశీ విశ్వేశ్వరస్వామి దేవాలయంలో త్రయోదశి సందర్భంగా ప్రదోషకాలంలో శ్రీ నందీశ్వరస్వామివారికి పంచామృతాభిషేకం, అష్టోత్తర శతనామార్చన, నీరాజన మంత్రపుష్పం వంటి పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇక మాసశివరాత్రి సందర్భంగా ఈ నెల 13వ తేదీ శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఆలయ యాగశాలలో రుద్రహోమం నిర్వహించనున్నట్లు ఈవో రజనీకుమారి తెలిపారు. ఈ హోమంలో పాల్గొనదలచిన భక్తులు రూ.1,516 చెల్లించి గోత్రనామాలు నమోదు చేసుకోవచ్చని, పాల్గొనే దంపతులకు శేషవస్త్ర ప్రసాదం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రత్యక్షంగా పాల్గొనలేని భక్తుల పేరుతో సంకల్పం చేసి హోమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే శనిత్రయోదశి సందర్భంగా శనిశ్వరుడికి తైలాభిషేకం కూడా ఉదయం 9 గంటల నుంచి నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జన్మనక్షత్ర, నామదోషాలు ఉన్నవారు ఈ పూజలో పాల్గొనడం ద్వారా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలుగుతాయని తెలిపారు. పూర్తి వివరాలకు 6303408458 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

# ఈనెల 15న ఇంటర్మీడియట్ ప్రవేశాల కోసం ప్రత్యేక కౌన్సిలింగ్

పాల్వంచ టౌన్, జూన్ 12, ప్రభాతవార్త:



కిన్నెరసాని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో ప్రవేశాల కోసం ఈనెల 15వ తేదీన ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. శ్యామ్ కుమార్ తెలిపారు. కళాశాలలో ఎంపీసీ విభాగంలో 40 సీట్లు, బైపీసీ విభాగంలో 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం కిన్నెరసాని జూనియర్ కళాశాల ప్రతిభా కేంద్రంగా కొనసాగుతున్నందున, అక్కడి ప్రవేశాలు ప్రత్యేక ప్రవేశ పరీక్ష ద్వారా మాత్రమే నిర్వహించబడుతున్నాయని తెలిపారు. ఆ సీట్లు పూర్తిగా గురుకుల విద్యాసంస్థల నుంచి ఎంపికైన ప్రతిభా జాబితా ఆధారంగా భర్తీ అవుతాయని పేర్కొన్నారు. స్థానిక గిరిజన విద్యార్థులకు నాణ్యమైన ఇంటర్మీడియట్ విద్యను అందించాలనే ఉద్దేశంతో ఈ విద్యా సంవత్సరంలో అదనంగా కళాశాలను మంజూరు చేసి, అందులో ఎంపీసీ, బైపీసీ విభాగాలను నిర్వహించేందుకు అనుమతి లభించినట్లు తెలిపారు. ఈ కళాశాలకు సంబంధించిన ప్రవేశాల కోసం ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమం ఈనెల 15వ తేదీ సోమవారం నాడు తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, భద్రాచలంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. అర్హత కలిగిన గిరిజన విద్యార్థులు తమ అసలు ధ్రువపత్రాలతో కౌన్సిలింగ్‌కు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎస్. శ్యామ్ కుమార్ కోరారు.

## బోనకల్ మండలానికి రూ.25.2 కోట్లతో 6 బ్రిడ్జిల మంజూరు

**- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ధన్యవాదాలు**

**బోనకల్, ప్రభాతవార్త:**
మండల ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క చొరవతో బోనకల్ మండలానికి రూ.25.2 కోట్లతో 6 బ్రిడ్జిలు మంజూరయ్యాయి.

**బోనకల్ మండలానికి మంజూరైన బ్రిడ్జి పనులు:**

1. కలకోటమోటమర్రి రోడ్డు: కలకోట గ్రామం వద్ద రూ.4.2 కోట్లతో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం. 2. కలకోటమోటమర్రి రోడ్డు రూ.5 కోట్లతో మరో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం. 3. రావినూతలప్రొద్దుటూరు రోడ్డు: గార్లపాడు, ఎల్.గోవిందాపురం, ప్రొద్దుటూరు గ్రామాల వద్ద రూ.8 కోట్లతో 3 మైనర్ బ్రిడ్జిల పునర్నిర్మాణం. 4. బోనకల్అల్లపాడు రోడ్డుఅల్లపాడు గ్రామం వద్ద రూ.8 కోట్లతో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం. ఈ బ్రిడ్జిల నిర్మాణంతో బోనకల్ మండల గ్రామాల ప్రజలకు దశాబ్దాల రవాణా కష్టాలు తీరనున్నాయి.



వర్షాకాలంలో వాగులు పొంగి రాకపోకలు స్తంభించే పరిస్థితి తొలగిపోనుంది. రైతులు, విద్యార్థులు, వ్యాపారులు సురక్షి తంగా ప్రయాణించే అవకాశం కలుగుతుంది. దీనిపై బోనకల్ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మధిర నియోజకవర్గ అభివృద్ధికి, ముఖ్యంగా బోనకల్ మండలంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారికి, రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ, ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరావు, పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మాజీ జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు, రావినూతల సర్పంచ్ బద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ముష్టికుంట్లలో భక్తిశ్రద్ధలతో శ్రీ కంఠమహేశ్వర స్వామి జలాభిషేకం

**బోనకల్, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలో శ్రీ



కంఠమహేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో జలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. గ్రామ గౌడ సంఘం పెద్దలు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి గ్రామ ప్రజల సుఖసంతోషాలు, సమృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బంధం నాగేశ్వరావు మాట్లాడుతూ, శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆశీస్సులతో



గ్రామంలో శాంతి, సౌభాగ్యాలు నెలకొనాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో కల్లుగీత సొసైటీ చైర్మన్ దారా నాగేశ్వరావు, సెక్రటరీ బంధం అద్దంకి నాగేశ్వరావు, కోశాధికారి సురభి వెంకన్నతో పాటు మంద రామారావు, బంధం బాబు, దారగాని ముత్యం, దారగాని కృష్ణ, పరచగాని లాలయ్య, జక్క రమేష్, అమిరేని సంతోష్, బోయినపల్లి మురళి, బోయినపల్లి ఉమామహేశ్వర, అమిరేని సీతయ్య, బంధం పెద్ద నాగేశ్వరావు, బంధం రవి, బంధం నాగేశ్వరావు, బంధం హుస్సేన్, బంధం ఉదయ్ కుమార్, బోయినపల్లి వీరబాబు, బంధం అనీల్, బంధం రంగయ్య, బోయినపల్లి మంగయ్య, బంధం అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు. జలాభిషేక కార్యక్రమానికి గ్రామ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమం భక్తిమయ వాతావరణంలో ఘనంగా సాగింది.

## పాఠశాల పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**- శ్రామిక మహిళ ఫోరం జిల్లా నాయకురాలు**

**సిహెచ్.సీతామహాలక్ష్మీ**

బోనకల్, ప్రభాతవార్త: పాఠశాల పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని శ్రామిక మహిళ ఫోరం(ఏఐటీయూసీ) జిల్లా నాయకురాలు సిహెచ్ సీతామహాలక్ష్మి కోరారు. శుక్రవారం పాఠశాలల కార్మికులతో డిహెచ్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి యంగల ఆనందరావు అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల పారిశుద్ధ్య కార్మికులు రాష్ట్రంలో 50వేల పైగా పనిచేస్తున్నారన్నారు. వీరిని ప్రభుత్వాలు శ్రమ దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో పాఠశాల సర్వీస్ పర్సన్గా గుర్తింపు ఉండన్నారు. ప్రస్తుతం ప్రజాప్రభుత్వం చెప్పే రేవంత్రెడ్డి విద్యాశాఖను తన చేతిలో పెట్టుకొని పాఠశాల పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమాన్ని విస్మరించారన్నారు. ఉపాధి హామీ కార్మికులకు గుర్తింపు ఉందని, పారిశుద్ధ్య కార్మికులకు మాత్రం ఏటువంటి గుర్తింపు లేదన్నారు. పాఠశాల పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వం గుర్తించి కార్మికులుగా గుర్తింపు కార్డులను ఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రత, మెరుగైన వైద్య సదుపాయం, వేతనాలు



వారి బ్యాంకు ఎకౌంట్ వేయడం తదితర అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని అన్నారు. వేతనాలు కమిటీ ద్వారా అందజేసే విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని కోరారు. అరకొర వేతనాలు చెల్లిస్తూ వీరి జీతాల నుంచే చీపురు, ఫినాయిల్ తదితర ఖర్చుల భారాన్ని పారిశుద్ధ్య కార్మికులపై మోపుతున్నారన్నారు. పాఠశాల పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని అన్నారు. వీరి పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని లేనియెడల రానున్న పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. పై సమస్యలను పరిష్కరించాలని ఎంఈఓ, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శిరీష, మరియమ్మ, జయమ్మ, రాములమ్మ, వరలక్ష్మి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## చొప్పకట్లపాలెం గ్రామ పంచాయతీలో కంప్యూటర్ ప్రారంభం

**బోనకల్, ప్రభాతవార్త:** చొప్పకట్లపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కంప్యూటర్ ఏర్పాటు చేశారు. శుక్రవారం సాయంత్రం కంప్యూటర్ ను సర్పంచ్ కూతురు రుద్విక స్విచాన్ చేసి ప్రారంభించింది. పంచాయతీ కార్యాలయంలో కంప్యూటర్, ప్రింటర్, ఇంటర్నెట్, ఇన్వర్టర్ లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాటేపల్లి అశ్విని, ఉప సర్పంచ్ పల్లా కొండలరావు, వార్డు సభ్యులు బోయినపల్లి పున్నయ్య, కొండేటి అప్పారావు, మార్కపూడి రజిని, కార్యదర్శి మొగిలి శివశంకర్, గ్రామ పెద్దలు ఏడునూతల నరసింహారావు, సిపిఎం నాయకులు బండి శ్రీనివాసరావు, పొన్నం నాగేశ్వరరావు, మల్టీ పర్పస్ వర్కర్ బోయన



సుధాకర్ పాల్గొన్నారు.




## మధిర ఎర్రుపాలెం మండలాల్లో 14 వంతెనలకు అనుమతులు

**- డిప్యూటీ సీఎం కృషితో బ్రిడ్జిల నిర్మాణానికి**

**రూ.47.90 కోట్లు మంజూరు..**



**మధిర జూన్ 12 ప్రభాతవార్త :** మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అంతర్గత రహదారుల నిర్మాణం కు అనుసంధానంగా అవసరమైన 14 వంతెనల పునర్నిర్మాణానికి 47.90 కోట్లు మంజూరు చేశారు. ఈ మేరకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ద్వారా పరిపాలన అనుమతులు జారీ అయ్యాయి. వీటిలో ప్రధానంగా ఎర్రుపాలెం నుండి గంపలగూడెం వెళ్లే రహదారి లో ఉన్న బ్రిడ్జి పునర్నిర్మాణానికి రూ.3.20 కోట్లు మంజూరయ్యాయి. అలాగే ఇదే రహదారిపై కి.మీ6 వద్ద ఉన్న వంతెన పునర్ నిర్మాణానికి 6.40 కోట్లు, బనిగండ్లపాడు నుండి ముదును మళ్ళీ వెళ్లే రహదారిలో తొమ్మిదో కిలోమీటర్ పరిధిలో రెండు బ్రిడ్జిల నిర్మాణానికి రూ.3.95 కోట్లు, పిడమ్మిడి రోడ్డు నుండి గన్నవరం గ్రామానికి వెళ్లే రహదారిలో బ్రిడ్జి నిర్మాణానికి రూ.4.కోట్లు, వెంకటాపురం నుండి గట్ల గౌరవరం వెళ్లే రహదారిలో సత్యనారాయణపురం గ్రామం వద్ద బ్రిడ్జి నిర్మాణానికి రు.4.10 కోట్లు, ఇదే రహదారిలో కిలోమీటర్ 3/5 పరిధిలో 4 వంతెనల పునర్నిర్మాణానికి రూ5.60 కోట్లు మధిర మండలం మాటూరు పేట గ్రామం వద్ద నిదానపురం మాటూరుపేట రోడ్డుపై హై లెవెల్ బ్రిడ్జి డ్రైన్ల నిర్మాణానికి రూ1.40 కోట్లు రాయపట్నం బ్రిడ్జి నుండి మోటమర్రి రోడ్డుపై బ్రిడ్జి పునర్నిర్మాణానికి రూ3.60 కోట్లు, చేసి నేను పాలెం ఇల్లూరు రోడ్డుపై హైలెవలు బ్రిడ్జి పునర్నిర్మాణ పనులకు రూ. 2.30 కోట్లు, దెందుకూరు ఖమ్మంపాడు గ్రామాల మధ్య హై లెవెల్ బ్యాలీ పునర్ నిర్మాణ పనులకు రూ.5.60 కోట్లు, మీనవోలు తొండల గోపవరం రోడ్డుపై బ్రిడ్జి నిర్మాణ పనులకు రూ.2.50 కోట్లు మధిర నందిగామ రోడ్డు పై రెండు మైనర్ బ్రిడ్జిల పునర్నిర్మాణ పనులకు రూ.5.50 కోట్లు విడుదలయ్యాయి.

**- రహదారుల నిర్మాణంతో మారనున్న గ్రామాల రూపురేఖలు..**

నియోజకవర్గ పరిధిలో మారుమూల గ్రామాలను మండల కేంద్రాలకు సమీప పట్టణాలకు అనుసంధానం చేస్తూ నిర్మిస్తున్న రహదారులు అవసరమైన బ్రిడ్జిల పునర్నిర్మాణ ప్రక్రియతో గ్రామాల రూపురేఖలు మారనున్నాయి. ప్రధానంగా వ్యవసాయ ఆధారిత ప్రాంతంగా ఉన్న మధిర నియోజకవర్గం లో గ్రామాలను పట్టణాలకు అనుసంధానం చేయడం ద్వారా రైతులు పండించిన పంటలను మార్కెటింగ్ చేసుకోవడంతో పాటు పట్టణాలతో పాటు సమీప మండల కేంద్రాలు రాష్ట్రీయ రహదారులకు అనుసంధానం కావడంతో రాకపోకలు విస్తృతం కావడం ద్వారా ఈ ప్రాంతాలు అభివృద్ధి బాటలో అడుగేయనున్నాయని చెప్పవచ్చు.

**- కాంగ్రెస్ శ్రేణుల ప్రజల హర్షం..**

మధిర ఎరుపాలెం మండలాలలో రూ 47.90 కోట్ల అంచనా తో రహదారిల విస్తరణకు అనుసంధానంగా అభివృద్ధిలను పునర్నిర్మాణం చేపట్టే పనులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నిధులు మంజూరు చేయడం పట్ల రెండు మండలాల పరిధిలోని కాంగ్రెస్ నాయకులు గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు ప్రత్యేకించి ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ పనులు చేపట్టబడుతున్నాయి. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధే ధ్యేయంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నిరంతరం కృషి చేస్తూ మధిర ప్రాంతానికి భారీ నిధులు తీసుకువస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు.

## మధిర డిఎంగా దేవరాజు

**మధిర జూన్ 12 ప్రభాతవార్త:** మధిర ఆర్టీసీ డిపో మేనేజర్గా తడికమళ్ళ దేవరాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అంకితభావంతో కృషి చేస్తానని తెలిపారు. డిపో అభివృద్ధికి ఉద్యోగులు, అధికారులు సమిష్టిగా సహకరించాలని కోరారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలి...

- మీసేవ సేవల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలి
- ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు



కొత్తగూడెం, జూన్ 12 ప్రభాతవార్త: ప్రజలకు మీసేవ ద్వారా అందిస్తున్న సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ విధానాల అమలుపై ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు అధికారులకు అవగాహన కల్పించారు. శుక్రవారం కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జీపీఓలు, ఆర్ఐలు, మీసేవ వీఎల్ఈలు, సెక్షన్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైదేశ్వరరావు మాట్లాడుతూ ఆదాయ, కుల, నివాస, కుటుంబ సభ్యుల ధృవపత్రాలు, ఈబీసీ, ఓబీసీ తదితర సేవలకు సంబంధించిన మీసేవ దరఖాస్తుల పరిశీలన పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే నిర్వహించబడుతుందని తెలిపారు. దరఖాస్తుదారులు సమర్పించిన డిజిటల్ పత్రాలను మాత్రమే పరిశీలించి నిబంధనల మేరకు ఆమోదం లేదా తిరస్కరణ నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. భౌతిక పత్రాలను స్వీకరించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీపీఎస్ అండ్ ఎంఆర్ఐఎస్ వెరిఫికేషన్ మొబైల్ అప్లికేషన్ వినియోగంపై అధికారులకు ప్రత్యేక శిక్షణ అందించారు. ఈ యాప్ ద్వారా దరఖాస్తుల పరిశీలనను సులభతరం చేసి నిర్ణీత గడువులోగా పరిష్కరించవచ్చని వివరించారు. ప్రతి దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని సూచించారు. మీసేవ కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వం నిర్ణయించిన రుసుములను మాత్రమే వసూలు చేయాలని, అదనపు రుసుములు వసూలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. దరఖాస్తుల నమోదు సమయంలో వివరాలను కచ్చితంగా నమోదు చేయడంతో పాటు డేటా ఎంట్రీలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో అధికారులు, మీసేవ కేంద్రాల నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని, సాంకేతిక లేదా పరిపాలనా సమస్యలు ఎదురైతే సంబంధిత తహసీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో జీపీఓలు, ఆర్ఐలు, మీసేవ వీఎల్ఈలు, సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తన విక్రేతలపై కఠిన చర్యలు తీసుకోవాలి...

- సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్



కొత్తగూడెం టౌన్, జూన్ 12 ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అమాయక రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్న నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు వ్యవసాయ శాఖ అధికారులు, టాస్క్‌ఫోర్స్ బృందాలు తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన సేవాలాల్ సేన సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో టాస్క్‌ఫోర్స్ తనిఖీలు కేవలం నామమాత్రంగా సాగుతున్నాయని, దీంతో నకిలీ విత్తన మాఫియా యథేచ్ఛగా వ్యవహరించే పరిస్థితి నెలకొన్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులు, టాస్క్‌ఫోర్స్ బృందాలు ఫెర్టిలైజర్ దుకాణాలపై అప్పుడప్పుడు తనిఖీలు నిర్వహించడం కాకుండా, ప్రతిరోజూ మండలాల వారీగా పర్యటిస్తూ నిరంతర నిఘా ఉంచాలని కోరారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి స్వయంగా రంగంలోకి దిగి అన్ని ఫెర్టిలైజర్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, నకిలీ విత్తనాలు విక్రయిస్తూ పట్టుబడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వారి లైసెన్సులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, సేవాలాల్ రైతు సేన నాయకులు ధరావత్ కృష్ణ నాయక్, బానోతు నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల ఖాతాలలో ఈఎస్ఐ నగదు చెల్లింపు...

- ఈఎస్ఐ సేవలను సద్వినియోగం చేసుకోవాలి...
- కృతజ్ఞతలు తెలియజేసిన ఏఐటీయూసీ నాయకులు



కొత్తగూడెం, జూన్ 12 ప్రభాతవార్త: సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు మే నెల వేతనాలతో పాటు ఈఎస్ఐ డబ్బులను కూడా కాంట్రాక్టర్లు చెల్లించేటట్లుగా సింగరేణి యాజమాన్యం సర్క్యులర్ ను విడుదల చేసిందని, దాని ప్రకారం జూన్ నెల నుండి ఈఎస్ఐ కి అర్హులైన కాంట్రాక్ట్ కార్మికుల అందరి ఖాతాలలో ఈఎస్ఐ నగదు చెల్లించడం ప్రారంభమైందని ఏఐటీయూసీ నాయకులు తెలిపారు. శుక్రవారం నాడు కార్పొరేట్ లోని సివిల్ కార్యాలయం వద్ద కాంట్రాక్ట్ కార్మికుల గేట్ మీటింగ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే దబ్బ్యా కృష్ణ ఫర్ లు మాట్లాడుతూ సింగరేణిలో ఈ ఎస్ ఐ అమలు చేయాలని అనేక సంవత్సరాలుగా చేసిన పోరాటాల నేపథ్యంలో, 18 రోజుల సమ్మె ఒప్పందంలో భాగంగా గత సంవత్సరం ఈఎస్ఐ లో కాంట్రాక్టర్లను మరియు కాంట్రాక్ట్ కార్మికులను యాజమాన్యం రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసి సంవత్సరం కావస్తున్నప్పటికీ ఈఎస్ఐ ఖాతాలలో నగదు చెల్లింపులు ప్రారంభం కాక పోవడంతో ఏఐటీయూసీ గా అనేక సందర్భాల్లో యాజమాన్యాని పై ఒత్తిడి తీసుకురావడం జరిగిందని, ఈ నేపథ్యంలోనే మే నెల నుండి వేతనాలతో పాటుగా ఈఎస్ఐ డబ్బులు ఈఎస్ఐ ఖాతాలలో చెల్లించేటట్లుగా సింగరేణి యాజమాన్యం సర్క్యులర్ ను విడుదల చేసిందని, దీని ఫలితంగా నగదు చెల్లింపులు ప్రారంభమైందని నాయకులు తెలిపారు. ఈ ఎస్ ఐ సేవల ద్వారా అనేక గుండె జబ్బులు, క్యాన్సరు, పెద్దపెద్ద ప్రమాదాలకు గురి అయినప్పుడు, రిఫరల్ జబ్బులకు ఈఎస్ఐ ద్వారా మెరుగైన వైద్యం పొందవచ్చని తెలిపారు. కుటుంబ సభ్యులందరికీ ఉచిత వైద్యం సేవలను ఉపయోగించుకో వచ్చు అన్నారు. ఇతర బీమా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సర్క్యులర్ ను విడుదల చేసిన యాజమాన్యానికి ఏఐటీయూసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతానికి ఈఎస్ఐ లో వేతన పరిమితి ప్రకారం అన్ స్కిల్, సెమిస్కిల్ కాంట్రాక్ట్ కార్మికులకే వర్తించనున్నదని అన్నారు. వేతన పరిమితిని పెంచి స్కిల్డ్ వర్కర్లకు, ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు వర్తించేటట్లుగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జె రమేష్, రబ్బాని పాషా, ప్రవీణ్, శంకర్, భాస్కర్, వీరయ్య, గణేష్, సంపత్, సునీల్, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం...

కొత్తగూడెం టౌన్, జూన్ 12 ప్రభాతవార్త: విద్యుత్ లైన్ మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేడబడుతుందని ఏడీఈ హేమచంద్ర బాబు తెలిపారు. విద్య నగర్, రాంనగర్, ఎన్కే నగర్, రామాంజనేయ కాలనీ, వేంకటేశ్వర కాలనీ, గాంధీ కాలనీ, వికలాంగుల కాలనీ, ఎక్స్ సర్వీసెమెన్ కాలనీ, శేషగిరి నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును, విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కోరారు.

## హైవే అథారిటీ అధికారులు నిర్లక్ష్యం వీడాలి

- ప్రమాదకరంగా గోదుమవాగు బ్రిడ్జి గుంతలు
- సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య

కొత్తగూడెం టౌన్, జూన్ 12 ప్రభాతవార్త:



రామవరం గోధుమవాగు బ్రిడ్జిపై ప్రమాదకరంగా ఏర్పడిన గుంతలను తక్షణమే పూడ్చి, వాహనదారుల ఇబ్బందులను తొలగించాలని సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య డిమాండ్ చేశారు. కొత్తగూడెం పట్టణం రామవరం పరిధిలోని గోధుమవాగు బ్రిడ్జిపై చాలా రోజులుగా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో శుక్రవారం సిపిఐ నాయకులు, ప్రజాప్రతినిధులు బ్రిడ్జిని సందర్శించి గుంతల ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జమలయ్య ఆయన మాట్లాడుతూ.. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ప్రధాన రహదారిపై ఉన్న బ్రిడ్జి అధ్వానంగా మారినా నేషనల్ హైవే అథారిటీ అధికారులు పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ఇక్కడ తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటూ వాహనదారులు తీవ్ర గాయాలపాలవుతున్నా అధికారుల్లో చలనం లేకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి యుద్ధప్రాతిపదికన బ్రిడ్జి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి జాతీయ రహదారిని దిగ్బంధిస్తామని హెచ్చరించారు. బ్రిడ్జిని సందర్శించిన వారిలో కార్పొరేటర్ కూరపాటి సుధాకర్, సర్పంచ్ వాడె రాములు, నాయకులు పాటి మోహన్ రావు, దాసరి అశోక్, సతీష్, కృష్ణ, ఇరిగినేని రాజేందర్ తదితరులు వున్నారు.

## లోక్ అదాలత్ ద్వారా కేసులను రాజీ చేసుకోవాలి

- డి.ఎల్.ఎస్.ఏ. సెక్రటరీ రాజేందర్



కొత్తగూడెం లీగల్, జూన్ 12 ప్రభాతవార్త: లోక్ అదాలత్ ద్వారా కేసులను రాజీ చేసుకోవాలని డి.ఎల్.ఎస్.ఏ. సెక్రటరీ రాజేందర్ కోరారు. మణుగూరు కోర్టు నందు జిల్లా న్యాయ సేవా సంస్థ (డి.ఎల్.ఎస్.ఏ.) సెక్రటరీ రాజేందర్ న్యాయవాదులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పెండింగ్‌లో ఉన్న రాజీ చేయదగిన సివిల్, క్రిమినల్, చెక్కు బౌన్స్ తదితర కేసులను రాబోయే లోక్ అదాలత్ ద్వారా పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన, తక్కువ ఖర్చుతో పరిష్కరించుకోవచ్చని, దీనివల్ల కక్షి దారులకు సమయం మరియు ధనం ఆదా అవుతాయని తెలిపారు. న్యాయవాదులు తమ వద్ద ఉన్న రాజీ చేయదగిన కేసులను గుర్తించి, సంబంధిత కక్షి దారులను లోక్ అదాలత్‌కు హాజరుపరిచి విజయవంతం చేయాలని ఆయన కోరారు. న్యాయవాదుల సహకారంతో ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించి ప్రజలకు సత్వర న్యాయం అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మణుగూరు కోర్టు జడ్జి కంభపు సూరి రెడ్డి గారు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రకాని గురు కృష్ణ, జనరల్ సెక్రటరీ వీర మధుసూదన్, న్యాయవాదులు, కుర్మా విజయరావు, బద్దం శ్రీనివాస్ రెడ్డి, పద్మావతి, వాసవి, రమేష్, సునీత, సుస్మిత, ప్రియాంక, కోర్టు న్యాయ సేవా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# పత్తి పంటలో తప్పనిసరిగా అంతర పంటలు వేయాలి

- పెసర, కంది పంటలు సాగు చేయాలి
- ఖమ్మం సహాయ వ్యవసాయ సంచాలకులు

కొంగర వెంకటేశ్వరరావు

రఘునాథపాలెం, ప్రభాతవార్త జూన్ 12 :







పత్తి పంటలో తప్పనిసరిగా అంతర్ పంటలు సాగు చేయాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం రఘునాథపాలెం మండల రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావంగా ఋతుపవన వర్షపాతం తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉందన్నారు.బోర్లు , బావుల మీద ఆధారపడిన రైతులకు రెండో పంటకు నీటి సౌకర్యం తక్కువగా ఉంటుంది కాబట్టి పత్తి పంటలో సాధ్యమైనంతవరకు అంతర పంటలుగా కంది, పెసర పంటలు వేసుకోవడం వల్ల రైతుకు అదనపు ఆదాయంతో పాటు భూసారం కూడా మెరుగవుతుందని అన్నారు . పప్పు దినుసులు అంతర పంటలూ సాగు చేయటం వలన రెండు విధాలుగా పత్తి, అపరాల వలన ఆదాయం చేకూరుతుందన్నారు .అపరాల సాగువలన భూసారం కూడా పెరుగుతుందని అన్నారు, ఐదు వరసల పత్తికి ఒక వరస కంది, మూడు వరసల పెసర లేదా మినుముకి ఒక వరుస పత్తి, ఐదు వరసల పెసరకు ఒక వరస కంది, నాలుగు వరుసల మొక్కజొన్నకి ఒక వరుస కంది విత్తుకోవాలని సూచించారు. రైతులు ఈ వానాకాలానికి పెసర రకాలు ఎంజీజీ 295, ఎంజీజీ 385, కందిరకాలైన డబ్లూఆర్‌జీ 255, ఎల్‌ఆర్‌జీ 41, మినుము రకాలైన పీయూ 31, విఎన్‌బీ 8 సాగు చేసుకోవాలని సూచించడం జరిగింది. రైతులకు జాతీయ ఆహార భద్రత పథకం కింద పెసర , కంది చిరు సంచులను రైతులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కర్నాటి ఉమామహేశ్వర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.




# దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- విలేకరుల సమావేశంలో తమిళనాడు బాధితులు

ఖమ్మం జూన్ 12, ప్రభాతవార్త :




మా ఇంటికి వచ్చి గొడవ చేసి మాపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని, తమ ఫిర్యాదును పట్టించుకోని పోలీసులపై చర్యలు తీసుకోవాలని తమిళనాడుకు చెందిన బాధితులు రాము పెరుమాళ్, రాము సుధ వేడుకొన్నారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. తమిళనాడు నుండి వచ్చిన తాము ఖమ్మం పాకబండబజార్‌లో నివాసం ఉంటూ తినుబండారాలు తయారు చేసి అమ్ముకుంటూ జీవనం సాగస్తున్నామని తెలిపారు. చుట్టుపక్కల వారికి ఇబ్బందులు కలుగకుండా పొగ గొట్టాన్ని సుమారు 40 అడుగుల పైనే ఉంచి చిమ్నీతో తినుబండారాలు తయారు చేసుకుంటున్నామని అన్నారు. పొగ గొట్టం వల్ల పొగ వస్తుందంటూ పక్కనే ఉన్న ఇంటికి సంబంధించిన వ్యక్తితో పాటు కొంతమంది తమ ఇంట్లోకి జొరబడి అకారణంగా దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ అని చూడకుంటా కొట్టారని తెలిపారు. వారు దాడి చేసిన దృశ్యాలు సిసి కెమెరా పుట్టేజిలో ఉన్నాయన్నారు. దాడి సంఘటనపై వన్‌టౌన్ సిఐకి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తెలిపారు. అకారణంగా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు దాడి చేసి తమ వ్యాపారాలపై జరిమానాలు విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలు ఉల్లంఘించకపోయినా జరిమానాలు విధించడమేంటని ప్రశ్నించారు. తమను భయభ్రాంతులకు గురి చేస్తున్న వ్యక్తిపై, తమ ఫిర్యాదును పట్టించుకోని పోలీసులపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:



భద్రాచలం పట్టణంలో ఆర్టీసీ ఇన్‌గేట్ వద్ద ఉన్న శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారికి పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే పూజలు అష్టోత్తరాలు చేయించుకోని తరించారు. అమ్మవారిని దర్శించుకొని వివిధరకాల మొక్కులు చెల్లించుకొని ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో శ్రీ విశ్వనాథ్ అమ్మవారికి అభిషేకం, అలంకరణ నిర్వహించారు. అనేక భక్తులు శుక్రవారం అమ్మవారిని దర్శించుకొని మంత్రముగ్గులయ్యారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అనేక మంది భక్తులు రాహుకల దీపం పెట్టి అమ్మవారిని ప్రార్థించారు.

# వైరా నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

- గోదావరి జలాలతో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తాం
- రైతులు, పేదల సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలు
- ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్



జూలూరుపాడు, ప్రభాతవార్త, జూన్ 12:

ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన కొనసాగుతుందని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, సమగ్రాభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. అంతేగాక నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగటం జరుగుతుందని స్పష్టం చేశారు. జూలూరుపాడులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో అత్యధిక శాతం ప్రజానీకం వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం సాగిస్తుందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు, రైతు కూలీలకు ఉపయోగకరంగా ఉండేందుకు వ్యవసాయరంగ అభివృద్ధిపై దృష్టి సారించామన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే వైరా నియోజకవర్గ ప్రాంతానికి సీతారామ ప్రాజెక్టు కెనాల్ ద్వారా గోదావరి నీటిని మళ్లించేందుకు కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేశామన్నారు. ఇందులో భాగంగానే ఇప్పటికే లింక్ కెనాల్ ద్వారా గోదావరి నీటిని మళ్లించే పనులు పూర్తి దశకు వచ్చాయని తెలిపారు. సీతారామ కెనాల్ ద్వారా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఉన్న చెరువులకు గోదావరి నీటిని మళ్లించేందుకు ప్రత్యేక కాలువల నిర్మాణం కోసం ఇప్పటికే సర్వే పూర్తయిందని, భూ సేకరణ అనంతరం వీలైనంత త్వరగా పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. డిస్ట్రిబ్యూటరీ కెనాల్ పనులు పూర్తయితే గోదావరి నీటితో ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని, తద్వారా వ్యవసాయరంగం పురోభివృద్ధి సాధించి రైతులు, రైతు కూలీలకు మేలు చేసిన వారమతమవుతామని అన్నారు. ఈ ఏడాది నియోజకవర్గంలో అత్యధిక విస్తీర్ణంలో రైతులు మొక్కజొన్న పంటను సాగు చేశారని, పంట చేతికి వచ్చిన తరుణంలో పంటను అమ్ముకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. దీన్ని గుర్తించి నియోజకవర్గంలో అన్ని మండలాల్లో ప్రత్యేకంగా మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేంద్రాల ద్వారా ప్రభుత్వమే పంటను కొనుగోలు చేసి సకాలంలో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసిన ఘనత ప్రభుత్వాన్ని తక్కిందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రం ధనిక రాష్ట్రంగా ఉందని, పదేళ్లపాటు పాలన కొనసాగించిన బీఆర్ఎస్ ప్రభుత్వం 8 లక్షల కోట్ల అప్పు మిగిలిచ్చిందని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పుకు ఇప్పటికీ ప్రతినెలా కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వేలకోట్ల రూపాయలతో పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. వీటితోపాటు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, నిరుపేద కుటుంబాలకు ఉచిత విద్యుత్, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు, అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు, సన్న బియ్యం పంపిణీ వంటి సంక్షేమ పథకాలను వేల కోట్ల రూపాయలతో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. గాంధేయవాది మీనాక్షి నటరాజన్ రాజ్యసభకు నామినేషన్ వేస్తే బిజెపి కుట్ర చేసి అడ్డుకుందని ఆరోపించారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా బిజెపి అనుసరించిన విధానం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నియంతృత్వం పాలన సాగిస్తుందని ఆరోపించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోతు మంగీలాల్ నాయక్, అల్లాడి నరసింహారావు, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, రామిశెట్టి రాంబాబు, వేల్పుల నరసింహారావు, రామిశెట్టి నాగేశ్వరరావు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనపై న్యాయ అవగాహన సదస్సు

అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 12:
అశ్వాపురం మండలంలో ఈరోజు బ్రిక్ లైన్ ఇండస్ట్రీ యజమానులతో బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఇండస్ట్రీ వద్ద జిల్లా మేజిస్ట్రేట్ రాజేంద్రకుమార్ వారిచే బాల కార్మికులపై న్యాయ సేవ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మేజిస్ట్రేట్ మాట్లాడుతూ బాల కార్మికుల వ్యవస్థ ను నివారించాలని 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టకుండా అందుబాటులో ఉన్న స్కూళ్లకు పంపించి వారిని విద్యావంతులుగా తయారు చేయాలని బాల కార్మికుల చట్టం గురించి తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఆలోచన నాగరాజు,బ్రిక్స్ యూనియన్ అధ్యక్షులు మద్రి మల్లారెడ్డి,గౌరవ అధ్యక్షులు కొండలరావు,గుర్రం రవీందర్, ఆకిటి రవీందర్ రెడ్డి, వడ్డెంపూడి రాము, నర్సి రెడ్డి, నాగేశ్వరరావు, ఎల్లారెడ్డి, జయచంద్రారెడ్డి, బద్దం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రామచంద్రాపురం పంచాయితీలో బడిబాట కార్యక్రమం

అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 12:
మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల రామచంద్రాపురం ప్రధానోపాధ్యాయులు ఎం.డి. ఆరిఫ్,గ్రామ సర్పంచ్ భూరెడ్డి స్వాతి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని తెలియజేసి వారి వివరాలను నమోదు చేసుకున్నారు. అందరూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న అన్ని సదుపాయాలను పొందాలని, అనవసరంగా ప్రైవేటు పాఠశాలలో డబ్బులు వృధా చేసుకోరాదని, ఈ సంవత్సరం నుండి మరిన్ని మెరుగైన సదుపాయాలను విద్యార్థులకు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో కొడాలి జగదీశ్వర రావు(భద్రాద్రి కొత్తగూడెం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ కమీషనర్),గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్,పాఠశాల ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# మణుగూరు ఏరియా ఏజీఎం (పర్సనల్)కు సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 12:
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా అధికార ప్రతినిధి ఏజీఎం (పర్సనల్) సలగల రమేష్ ను ఏరియా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా గార్డులు పుష్పగుచ్ఛం, శాలువాతో సన్మానించారు . అనంతరం సింగరేణిలోని ఇతర ఏరియాల్లో అమలు చేస్తున్నట్లుగా, వచ్చే నెల నుండి ప్రారంభమయ్యే కొత్త టెండర్‌లో మణుగూరు ఏరియా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు ఖాకీ యూనిఫామ్ మంజూరు చేయాలని గార్డులు రమేష్ ను కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వాస్ యూత్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు ఎస్. డి. నాసర్ పాషా, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్‌వైజర్ దొమ్మేటి సుధాకర్, పి. సుధీర్, ఆకిరెడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మణుగూరులో ఫ్రైడే - డ్రై డే

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 12: మణుగూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం బాపనకుంట గ్రామంలో "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది గ్రామంలో ఇంటింటికీ తిరిగి దోమల లార్వా ఉత్పత్తి కేంద్రాలను పరిశీలించి, యాంటీ లార్వా సర్వే చేపట్టారు. ఇళ్ల పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించి నివారణ చర్యలు తీసుకున్నారు. అనంతరం ప్రజలకు డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. వర్షాకాలం దృష్ట్యా ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, కూలర్లు, డ్రమ్ములు, టైర్లు, కొబ్బరి చిప్పల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. తాగునీటిని మరిగించి తాగాలని, జ్వరం వస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ సత్తెమ్మ, హెచ్ఈ డి. పరంగిణి, ఎంఎల్‌హెచ్‌పీ లక్ష్మీ, ఏఎన్ఎం ప్రమీల, హెల్త్ అసిస్టెంట్లు రాంప్రసాద్, కృష్ణ, ఆశా కార్యకర్తలుపాల్గొన్నారు.



# మణుగూరు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్‌గా సారంగపాణి

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 12:



మణుగూరు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్‌గా పదోన్నతిపై వచ్చిన ఓ. సారంగపాణి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో శిక్షణ నైపుణ్యాలను పెంపొందిస్తానని, ఏజెన్సీ ప్రాంతాల్లో ఆధునిక సాంకేతికత కోసం ఏటీసీ (అడ్వాన్స్ టెక్నాలజీ) కోర్సులను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఐటిఐ ప్రవేశాలకు ఈనెల 30 వరకు గడువు ఉన్నందున స్థానిక యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. భూపాలపల్లి ప్రభుత్వ ఐటిఐ లో టీ వో గా పని చేస్తూ పదోన్నతి పై మణుగూరు ఐటిఐకి రావడం జరిగిందని ఆయన తెలిపారు.

# అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి ఖమ్మం కమిషనరేట్‌కు బదిలీ

అశ్వాపురం,ప్రభాతవార్త జూన్ 12:




అశ్వాపురం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న గూడ అశోక్ రెడ్డి ఖమ్మం కమిషనరేట్ కు బదిలీ అయ్యారు. పోలీసుల అంతర్గత బదిలీలలో భాగంగా మల్టీ జోన్1 పరిధిలోని పలువురు ఇన్‌స్పెక్టర్లను స్థానచలనం చేస్తూ మల్టీ జోన్ 1 ఐజీపీ సంపత్ చంద్ర శేఖర్ రెడ్డి శుక్రవారం నాడు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆదేశాల ప్రకారం.ప్రస్తుతం అశ్వాపురం పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ గా విధులు నిర్వహిస్తున్న గూడ అశోక్ రెడ్డి ని ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సీసీఎస్‌బీ కి బదిలీ చేశారు. అలాగే ఖమ్మం కమిషనరేట్ సీసీఎస్‌బీలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న చిలువేరు ఎల్లయ్య ను అశ్వాపురం పోలీస్ స్టేషన్ నూతన ఎస్‌హెచ్ఓ గా నియమించారు.




# అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్న ఫారెస్ట్ అధికారులు

- అత్యుత్సాహం ప్రదర్శిస్తూ సామాన్య ప్రజలపై జులుం
- ఊరు మధ్యలో ఫారెస్ట్ భూమి అంటూ అభివృద్ధికి అడ్డంకులు
- ఆధారాలతో సహా ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తాం
- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్

అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 12;



అశ్వాపురం మండలంలో పలు కంపార్ట్ మెంట్ లలో విధులు నిర్వహిస్తున్న అటవీ శాఖ అధికారులు అధికార పార్టీ కి వత్తాసు పలుకుతూ సామాన్య ప్రజలపై అత్యుత్సాహం కనపరుస్తూ జులుం ప్రదర్శిస్తున్నారని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ఫారెస్ట్ అధికారులపై మండి పడ్డారు. ఈ రోజు పాత్రికేయులతో వారు మాట్లాడుతూ అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని వుందన్నట్లు ప్రతీ అభివృద్ధి కార్యక్రమాలకు ఆ అధికారులు అడ్డు పడి అభివృద్ధి ని అడ్డుకుంటున్నారన్నారు. ఊరు మధ్యలో ఫారెస్టు భూమి అంటూ కొత్త భాష్యాలకు, వివాదాలకు తెర లేపుతున్నారని, ఊరు మధ్యలో ఫారెస్ట్ భూమి అంటూ హడావుడి చేయటంలో ఆంతర్యమేమిటో అర్థం కావట్లేదన్నారు. వీరు అటవీ భూమి అన్న ప్రాంతం చుట్టూ సీసీ రోడ్లు, బహుళ అంతస్తుల భవనాలు, మిషన్ భగీరథ పైప్ లైన్ లు, ఇంటింటికి నల్లా కనెక్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు ఇవన్నీ కళ్ళ ముందు కనిపిస్తున్నా కొన్ని నిర్దేశిత ప్రాంతాలను మాత్రమే ఎంచుకొని ఇది ఫారెస్టు భూమి, ఇక్కడ ఎటువంటి నిర్మాణాలు చేపట్టొద్దు అని హుకుం జారీ చేస్తూ ప్రజలకు కొంతమంది అధికారులు భయభ్రాంతులకు చేస్తున్నారని, అధికార పార్టీ నాయకుల ప్రోద్బలం తో మామూళ్ల మత్తులో జోగుతూ వందల ఎకరాల భూమిని అన్యాక్రాంతం చేస్తూ బడా బాబులకు అప్పచెప్పు, ఉన్నత అధికారుల మెప్పు కోసం అటవీ భూమిని మేము కాపాడాము అని చెప్పుకోవటం కోసం సామాన్య ప్రజలపై విరుచుకుపడటం దారుణమ న్నారు. ఇట్టి విషయాలపై సంబంధిత శాఖల ఉన్నత అధికారులకు సిసియఫ్ కు ఫిర్యాదు చేయబోనున్నామని ,అధికారులు పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు.

# వృకాస జిల్లా అధ్యక్షుడిగా అన్నవరపు కనకయ్య, కార్యదర్శిగా శ్రీనివాసులు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 12:
తెలంగాణ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా అన్నవరపు కనకయ్య, రేపాకుల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నెల 11 మణుగూరులోని కిన్నెర కళ్యాణ మండపంలో జరిగిన సంఘం నాలుగో జిల్లా మహాసభల్లో ఈ ఎన్నిక జరిగిందని వారు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులుగా మచ్చ వెంకటేశ్వర్లు, బి. చిరంజీవి, నిమ్మల వెంకన్న, శెట్టి వినోద, ముదిగొండ రాంబాబు, గడ్డం స్వామి, సోలం నాగరత్నమ్మ; జిల్లా సహాయ కార్యదర్శులుగా మర్మం చంద్రయ్య, బత్తుల వెంకటేశ్వర్లు, ఆలేటి కిరణ్, యాస నరేష్, బందెల చంటిలతో పాటు మరో 26 మంది జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నికైనట్లు తెలిపారు.




# వాతావరణానికి అనుకూలంగా ఉన్న పంటలు పండించాలి

## - రైత్నాగానికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**ఇల్లందు, జూన్ 12, ప్రభాతవార్త:**





మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నీటి లభ్యత, వర్షాలను ఆధారం చేసుకొని రైతులు పంటల సాగును చేసుకోవాలని ఏడిఏ లాల్ చంద్ తెలిపారు. శుక్రవారం పిఏసిఎస్ కార్యాలయంలో జీలుగు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఏదాది వర్షాలు పరిస్థితి వాతావరణ శాఖ సైతం అంచనా వేయలేని స్థితిలో ఉందని దీన్ని దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో సాగు చేసే పంటలను నీటి ఎద్దడిని తట్టుకునే పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సహజ సిద్ధమైన ఎరువులను వాడాలని తెలిపారు. జీలుగా పిల్లి పెసర అలాంటి వాటిని వినియోగించాలన్నారు. ఏడాది అధిక మొత్తంలో మొక్కజొన్న దిగుబడి వచ్చినట్లు తెలిపారు. దీని దృష్ట్యా ఈసారి పంట మార్పిడి పై దృష్టి సారించాలని పెసర్లు, నువ్వులు, కందులు, ఆయిల్ ఫామ్ వంటి పంటల సాగుకు కృషి చేయాలని సూచించారు. జీలుగు విత్తనాలను వినియోగించడం మూలాన ఖర్చు తగ్గడంతో పాటు సహసిద్ధమైన ఎరువులు పంటకు లభిస్తుందన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసిందన్నారు. ఇల్లందు మండలంలో రెండు లక్షల టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. సబ్సిడీ పోను 30 కేజీల బస్తా రూ. 2450.50 పైసలకు అందిస్తున్నట్లు తెలిపారు. 550 బస్తాలు ప్రస్తుతానికి అందుబాటులో ఉన్నాయని ఇప్పటికే కొంతమంది రైతులు కొనుగోలు చేసుకోవడం జరిగిందని, అవసరమైతే మరింత తెప్పించడానికి సిద్ధంగా ఉన్నట్లు పిఏసిఎస్ సీఈఓ హీరాలాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర, మున్సిపల్ కౌన్సిలర్ లు రమేష్, జాఫర్, వంశీ, సైదుమియా, ఏఓ సతీష్ కుమార్, సొసైటీ డైరెక్టర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బోళ్ల సూర్యం, నాయకుడు దొడ్డ డానియల్, పిఏసిఎస్ సిబ్బంది ఇమ్రాన్, నరసింహా, రామకృష్ణ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పెంకు ఫ్యాక్టరీ యాజమాన్యాలు చర్చలకు రావాలి: సీపీఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ

**ఇల్లందు అర్బన్, జూన్ 12, ప్రభాతవార్త:**

పెంకు కార్మికుల వేతనాల పెంపు, మౌలిక వసతుల కల్పన డిమాండ్లతో ఇల్లందులో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ, పెంకు ఫ్యాక్టరీ యాజమాన్యాలు మొండి వైఖరి వీడి కార్మికులతో చర్చలు జరిపి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. 12 గంటలు కష్టపడి పనిచేసినా కార్మికులకు కేవలం రూ.300-350 మాత్రమే వేతనం అందుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్న యాజమాన్యాలు వెంటనే స్పందించి న్యాయమైన వేతనాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని



హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు వైబాగుల శ్రీను, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు బస్టాండ్ ఆటో స్టాండ్ స్థలంలో అక్రమ కట్టడాలను తొలగించాలి





**ఇల్లందు అర్బన్, జూన్ 12, ప్రభాతవార్త:**

ఇల్లందు కొత్త బస్టాండ్ వద్ద ఆటోస్టాండ్ స్థలంలో అక్రమ కట్టడాలను తొలగించాలని కోరుతూ తెలంగాణ ప్రగతిశీల ఆటో, మోటార్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.మున్సిపల్ ఛైర్పర్సన్, కమిషనర్ కు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆటో, మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి మాట్లాడుతూ గత 30సంవత్సరాలుగా ఇల్లెందు బస్టాండ్ వద్ద ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఆటోస్టాండ్ ను ఏర్పాటు చేసుకొని వివిధ గ్రామాలకు ఆటోలను నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారని అన్నారు.ఈ స్థలంలో కొక్కు సారయ్య అనే వ్యక్తి అక్రమంగా షాపు ఏర్పాటు చేసుకున్నాడని అన్నారు.దీనివల్ల ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు స్పందించి ఆటోస్టాండ్ స్థలంలో అక్రమ కట్టడాలను తొలగించాలని,ఆటో కార్మికులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ముందుగా ఇల్లందు ఎస్ హెచ్ ఓ గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల ఆటో, మోటార్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు)ఇల్లెందు బ్రాంచ్ కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు పల్లి సుధాకర్,డి.మోహన్ రావు నాయకులు కాంపాటి కిరణ్ కుమార్,అజ్మీర రవికుమార్,బానోత్ శ్రీను,బానోత్ సకిందర్,మూడు నరేష్,జరుపుల లక్ష్మణ్,బానోత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్పీని కలిసిన ఆటో జేఏసీ ప్రెసెడెంట్ మర్మం శంకర్

**భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:**

భద్రాచలం డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అరుణ్ కుమార్‌ను ఆటో జేఏసీ అధ్యక్షులు మర్మం శంకర్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ముందుగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మర్మం శంకర్ మాట్లాడుతూ.. డీఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అరుణ్‌కుమార్ శాంతి భద్రతల విషయంలో తనదైన మార్కును చూపిస్తారని, తనకున్న అనుభవ చాతుర్యంతో గంజాయి నిర్మూలనకు కృషి చేస్తారని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా నేరాల కట్టడిలో పోలీసులకు అనునిత్యం సహకరించేందుకు ఆటో యూనియన్ జేఏసీ సహకరిస్తుందని అన్నారు.



# ఇల్లెందు వార్త

## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఈ నెల 15 నుంచి ఇంటర్ ప్రవేశాలకు కౌన్సిలింగ్...

**ఇల్లందు, జూన్ 12, ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలు ఈ నెల 15వ తేదీ నుండి ప్రారంభించనున్నట్లు భద్రాచలం ఆర్సిఓ బి అరుణకుమారి, సుదిమళ్ళ పాఠశాల ప్రిన్సిపల్ కె మాధవి శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలు పేర్కొన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన బాల, బాలికలు మొదటి సంవత్సరం ఇంటర్ ప్రవేశం కొరకు 15వ తేదీన భద్రాచలం గురుకుల సంక్షేమ పాఠశాల కళాశాలలో ఉదయం 9 గంటలకు తమ ఒరిజినల్ ధృవీకరణ పత్రాలతో హాజరు కావాలన్నారు. జిల్లా పరిధిలోని భద్రాచలం, సుదిమళ్లలో బాలికలకు, కిన్నెరసాని, దమ్మపేట, గుండాలలో బాలురకు ఎంపిసి, బైపిసి గ్రూపులలో ఖాళీలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు.

# కౌలు హక్కు బహిరంగ వేలం పాట

**పెనుబల్లి, జూన్ 12, ప్రభాతవార్త:** పెనుబల్లి మండలం నీలాద్రి శ్రీ



నీలాద్రీశ్వర స్వామి వారికి చెందిన అన్నపురెడ్డిపల్లి మండలం నామవరం గ్రామంలో సర్వే నెం. 22/ ఈ/2/రూ లో గల 1 ఎకరం 11 నెలల కాల పరిమితి తో కౌలు హక్కుకు శుక్రవారం ఉదయం 9 గంటలకు రాజాపురం గ్రామంలో శ్రీ కోదండ రామాలయం నందు బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఈ వేలంలో రాజాపురం వాస్తవ్యులు వెంకయ్య 13500 రూపాయలకు హెచ్చు పాట పాడారు. గత సంవత్సరపు పాట కంటే ఈ సంవత్సరం 2500 రూపాయలు అధికంగా రావడం జరిగిందని కార్యనిర్వహణాధికారి తెలిపారు.

# ఓటర్ల జాబితా సవరణపై బీఎల్ఏలకు అవగాహన

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సార్ ) కార్యక్రమంపై బూత్ లెవల్ ఏజెంట్లు ( బి ఎల్ ఏ )లకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సమావేశం పట్టణంలోని హరిత హోటల్ నందు శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, బీఎల్ఏల బాధ్యతలు, ఓటర్ల నమోదు, తొలగింపులు, మార్పులు, అభ్యంతరాల పరిష్కార విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోట దేవి ప్రసన్న గారు, టీపీసీసీ సార్ సూపర్ ట్రైనర్ కోఆర్డినేటర్ గరిసెల సురేందర్ ముదిరాజ్ హాజరు అయ్యారు.ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు చురుకైన పాత్ర పోషించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే దిశగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని నాయకులు దిశానిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూనం కృష్ణ , ఉప సర్పంచ్ రత్నం కవిత, వార్డు మెంబర్లు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, 179 బూత్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు

### కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు

*కామేపల్లి, జూన్ 12 ప్రభాతవార్త:*

అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం దశల వారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవడం జరుగుతుందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు అన్నారు.ప్రతి పేద వాడికి ఇందిరమ్మ ఇల్లు



కార్యక్రమం లో భాగంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సహకారంతో ఐటిడిఏ ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇంటికి కామేపల్లి మండలం జగన్నాథతండా లో శుక్రవారం ఆయన శంకుస్థా పన చేశారు. రేపల్లె వాడ లో పూర్తి అయిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేశారు. అనంతరం రాంబాబు మాట్లాడుతూ ఎవరు నిరాశ పడొద్దని,అర్హులైన ప్రతి పేద వాడికి ఇల్లు మంజూరు చేపించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఫత్తే మహ్మద్,జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్,రేపల్లెవాడా సర్పంచ్ దీను, ఉపసర్పంచ్ కిషన్,ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోత్ గబ్రునాయక్,హౌసింగ్ ఏఈ బేబీ,వీరన్న,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన యూత్ కాంగ్రెస్ నాయకులు

*కారేపల్లి జూన్ 12 ప్రభాతవార్త*

సింగరేణి మండలంరేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన ఈసం లక్ష్మీ ్మనరసు ఇటీవల మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని యూత్ కాంగ్రెస్ నాయకులు గుడిపూడి



తిరుమల రావు శుక్రవారం పరామర్శించిదశదిన కర్మ శనివారం జరగ నున్నందున కుటుంబానికి కుంట బియ్యాన్ని అందజేశారు. కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య రేగుల గూడెం గ్రామ సర్పంచ్ మోతి వీరస్వామి గేటు కారేపల్లి కాంగ్రెస్ నాయకులు జక్కుల కుమార్ గేటు కారేపల్లి ఉపసర్పంచి కందుల శ్రీనివాసరావు రేగుల గూడెం ఉపసర్పంచి ఆవుల సత్యనారాయణ ఉండం సాంబ చేపల సొసైటీ చైర్మన్ ఈసం ఐలయ్య జారా లక్ష ్మయ్య ఎల్లబోయిన నరసింహారావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

## ముచ్చర్ల వాటర్ ట్యాంకులలో క్లోరినేషన్ ఎస్సీ బాలుర వసతి గృహం

### పరిసరాలు పరిశుభ్రం సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ

*కామేపల్లి, జూన్ 12 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో మంచినీటి వాటర్ ట్యాంకులలో శుక్రవారం క్లోరినేషన్ నిర్వహించారు. వర్షాకాలం ప్రవేశించిన నేపథ్యంలో ముందస్తుగా మంచినీటి పథకాలలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది ముమ్మరంగా క్లోరినేషన్ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహం ఆవరణంను శుభ్రపరిచారు. పెద్దమ్మ తల్లి గుడి నుండి జగన్నాతండ రోడ్డు వరకు ఫార్మేషన్ రోడ్డులో నిర్మిస్తున్న కల్వర్టు నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనురాధ,పం చాయతీ సిబ్బంది,గ్రామ పెద్దలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజీలపై షాపులు నిర్మించిన వారికి నోటీసులు

*దమ్మపేట, జూన్ 12 ప్రభాతవార్త:*

దమ్మపేట గ్రామ పంచాయతీ పరిధిలో డ్రైనేజీలపై షాపులు నిర్మించిన వారికి పంచాయతీ కార్యదర్శి అనంత కుమార్ నోటీలు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటనలో



ఆయన మాట్లాడుతూ పంచాయతీలో శిథిలావస్థకు చేరిన ఇండ్ల యజమానులు, ఖాళీ స్థలాల యజమానులు జూన్ 14వ తేదీలోపు వాటిని శుభ్రం చేయించాలని తెలిపారు. అదేవిధంగా కొంత మంది షాపుల యజమానులు డ్రైనేజీపై శాశ్వత నిర్మాణాలు చేసి రోడ్డుపైనే వ్యాపారాలు నిర్వహిస్తున్నారని వారు కూడా జూన్ 14వ తేదీలోపు ఖాళీ చేసి ప్రత్యామ్నాయం చూసుకోవాలని, లేనియెడల పంచాయతీ రాజ్ చట్ట ప్రకారం చర్యలు చేపడతామని కార్యదర్శి హెచ్చరించారు. దీంతో నోటీసులు అందుకున్న షాపుల యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బర్లగూడెం లో వైద్య శిబిరం

### ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్ శ్రీదేవి, సిబ్బంది

*కామేపల్లి, జూన్ 12 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామం లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో పాల్గొన్న వారికి డాక్టర్ శ్రీదేవి, వైద్య సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేసి ఆరోగ్యపరమైన సూచనలు



చేశారు. అనంతరం డ్రై డే కార్యక్రమాలను డాక్టర్ పర్యవేక్షి ంచారు. వర్ష కాలంలో వచ్చే కీటకాల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులు, కలుషితం అయినా నీటి ద్వారా వచ్చే వ్యాధులను ముందస్తుగా ఎలా నివారించాలో గ్రామస్తులకు వివరించారు. గర్భిణీ మహి ళలు పౌష్టికాహారం తీసుకోవాలని, ప్రభుత్వ వైద్యశాలలోనే ప్రసవం చేయించుకోవాలని కోరారు. ఈ శిబిరంలో సర్పంచ్ కిషన్ నాయక్, హెచ్ ఈ ఓ కే. వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది టి. శ్రీకాంత్, ఎం. శ్రీనివాస్, ఏఎ న్ఎంలు ఎస్. నాగేంద్రమ్మ, మల్లీశ్వరి, కళావతి, ఆశా కార్యకర్తలు ప్రమీల, సుజాత, రాంబాయి పాల్గొన్నారు. కాగా మెడికల్ కళాజాత బృందం బర్లగూడెం గ్రామాన్ని సందర్శించి వర్షాకాలంలో వచ్చే అంటు వ్యాధులను, తీసుకోవలసిన జాగ్రత్తలను పాటల రూపంలో వివరించడం జరిగింది

## క్యాన్సర్ జయించాలంటే మనోధైర్యమే కీలకం

### డాక్టర్ రామకృష్ణ ప్రసాద్

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

క్యాన్సర్ మహమ్మారిని జయించడంలో వైద్యంతో పాటు రోగికి ఉండే మనోధైర్యమే అత్యంత కీలకమైన ఆయుధమని సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి ప్రముఖ ఆంకాలజీ నిపుణుడు డాక్టర్ రామకృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం కరీంనగర్‌లో యశోద ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలు కీలక అంశాలను వెల్లడించారు. సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి రేడియేషన్ ఆంకాలజీ విభాగంలో అత్యంత ఆధునికమైన 'హైపర్‌సైట్' సాంకేతికతను అందుబా టులోకి తెచ్చామన్నారు.. భారతదేశంలో మరెక్కడా లేని ఈ అత్యాధునిక సాంకేతికత, కేవలం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో మాత్రమే అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. ఈ టెక్నాలజీతో క్యాన్సర్ కణాలు ఉన్న ప్రాంతాన్ని ఖచ్చితంగా గుర్తించి, కేవలం ఆ భాగాలకు మాత్రమే రేడియేషన్ అందిస్తారనీ తెలిపారు.. చికిత్స సమయంలో చుట్టుపక్కల ఉండే ఆరోగ్యకరమైన కణజాలాలపై ప్రభావం చాలా తక్కువగా ఉంటుందన్నారు. దుష్ప్రభావాలు గణనీయంగా తగ్గుతాయన్నారు. క్యాన్సర్‌ను మొదటి దశలోనే గుర్తిస్తే సంపూర్ణంగా నయం చేసే అవకాశాలు




## ఐఐటి ర్యాంకర్‌ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

*అశ్వారావుపేట రూరల్, జూన్ 12 ప్రభాతవార్త:*

బాసర ఐఐటీ లో ఆల్ ఇండియా 561 వ ర్యాంక్ సాధించిన మండలంలోని నారాయణ పురం గ్రామానికి చెందిన కీర్తి అనే విద్యార్థినిని మండల బిఆరఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ క్రమంలో శుక్రవారం విద్యార్థినిని నాయకులు కలుసుకొని అభినందించి బహుమతిని అందజేసి శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ



రాష్ట్రంలో మన అశ్వారావుపేట మండలానికి మంచి తెచ్చినందుకు, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కష్టపడి చదివే విద్యార్థులకు వారు సాధించిన విజయాలు మరి ంత ప్రోత్సాహాన్ని అందిస్తాయని తెలిపారు. పరీక్షలలో అత్యదిక మార్కులు సాధించటానికి కావలసినది క్రమశిక్షణ, పట్టుదల, గురువుల దగ్గరనుండి నేర్చుకొనే క్రమశిక్షణ మాత్రమే ఇంతటి విజయానికి కారణం అని అన్నారు. ప్రస్తుతం విద్యార్థి కీర్తి వాళ్ళ తల్లిదండ్రులు నివసిస్తున్నది పూరీ గుడిసె అవ్వటం వలన వెంటనే మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి ప్రస్తుత ఎమ్మెల్యే జారే అధినారాయణకి ఫోన్ చేసి విషయాన్ని తెలియజేసి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయమని కోరారు. దానికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఇళ్ళు మంజూరు చేస్తా అని అన్నారు. అడిగిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణకి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆరఎస్ నాయకులు డాక్టర్ ఉదయ జ్యోతి, కాసాని చంద్రమోహన్, పద్మ, భూక్య. ప్రసాద్ రావు, సంక ప్రసాద్, చిన్నంశెట్టి వెంకట నరసింహం, జజ్జూరపు శ్రీరామమూర్తి, సత్య వరపు సంపూర్ణ, మోటూరి మోహన్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వ్యవసాయ యూనివర్శిటీ స్థాపన దినోత్సవ వేడుకలు

*అశ్వారావుపేట రూరల్, జూన్ 12 ప్రభాతవార్త:*

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం 62 వ స్థాపన దినోత్సవ వేడుకలు స్థానిక వ్యవసాయ కళాశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి అసోసియేట్ డీన్ ఇంచార్జి డాక్టబీర ఐవి శ్రీనివాస రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతు, వ్యవసాయ రంగం లో సాంకేతిక,పరిశోధన రైతు సంక్షేమం కోసం విశ్వ విద్యాలయం చేపడుతున్న కార్య క్రమాలను వివరించారు. విశ్వ విద్యాలయం రూపొందించిన రకాల గురించి వివరించారు. అలాగే వివిధ ఉద్యాన వన పంటల ప్రాముఖ్యత ను తెలియచేశారు. కాగా కళాశాల ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొని వ్యవసాయ రంగంలో విశ్వ విద్యాలయం సాధించిన విజయాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎనఎసఎస్ ప్రోగ్రాం అధికారులు పి ఝాన్సీ రాణి, శ్రీజన్, స్రవంతి, రామ్ ప్రసాద్, జంబమ్మ, కృష్ణ తేజ, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



# గిరిజన తండా నుండి ఉన్నత స్థానం పొందిన ఫిజియోథెరపీ

**వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న డాక్టర్ బాదావత్ రవి**

*కారేపల్లి జూన్ 12 ప్రభాతవార్త*

సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతున్న తరుణంలో సమాజంలో ఇప్పటికీ ఎంతోమంది పేదలు, వికలాంగులు, నిరుపేద కుటుంబాలు తమ జీవితాలను నిస్సహాయంగా గడుపుతున్నారు. అలాంటి వారి జీవితాల్లో ఆశాకిరణంగా నిలుస్తూ, వారి ముఖాల్లో చిరునవ్వులు పూయించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తి డాక్టర్ బాదావత్ రవి.ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని చిన్న గ్రామమైన కొత్త తండాకు చెందిన డాక్టర్ బాదావత్ రవి సామాన్య మధ్యతరగతి కుటుంబంలో జన్మించి, కష్టాలను మెట్లుగా చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించారు. మధ్య తరగతి రైతు కుటుంబం లో జన్మించిన డాక్టర్ రవి చిన్నప్పటి నుంచే పేద ప్రజల బాధలను, గ్రామీణ ప్రాంతాల్లోని వైద్య సమస్యలను దగ్గరగా చూసిన ఆయన, జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత కూడా తన మూలాలను మరువకుండా సమాజ సేవను తన ధ్యేయంగా ఎంచుకున్నారు.అమెరికా లాంటి దేశాల్లో సేవలు అందించి డాక్టర్ ప్రస్తుతం తన పుట్టిన గడ్డ పై మమకారంతో సింగరేణి మండలంలో వికలాంగుల కు సేవలు అందించాలనే దృక్పథం తో ముందుకు వచ్చారు.దేశ విదేశాల్లో వైద్య రంగంలో విశేష అనుభవం.. దేశ విదేశాల్లో వైద్య రంగంలో విశేష అనుభవం సంపాదించిన డాక్టర్ రవి, ఆధునిక వైద్య సాంకేతికతను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా నడవలేని వికలాంగులు, ప్రమాదాల్లో అవయవాలు కోల్పోయిన వారు, చిన్నారులు మరియు వృద్ధులకు తిరిగి నడిచే అవకాశం కల్పించాలనే మహోన్నత లక్ష్యంతో "మిషన్ వాక్" కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**మిషన్ వాక్ వికలాంగుల జీవితాల్లో కొత్త ఆశ**

మిషన్ వాక్ వికలాంగుల జీవితాల్లో కొత్త ఆశ నడక అనేది ప్రతి మనిషికి సాధారణ విషయం. కానీ కొందరికి అది కలగా మారిపోతుంది. పుట్టుకతో వచ్చిన లోపాలు, ప్రమాదాలు, అనారోగ్య సమస్యల కారణంగా నడవలేని పరిస్థితిలో ఉన్న ఎందరో వికలాంగులు జీవితంపై ఆశలు కోల్పోతుంటారు.అలాంటి వారికి మళ్లీ నడకను అందించాలనే ఉద్దేశంతో డాక్టర్ బాదావత్ రవి "మిషన్ వాక్" కార్యక్రమాన్ని రూపొందించారు.ఈ కార్యక్రమం ద్వారా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ప్రత్యేక యంత్రాలు, సహాయక పరికరాలు, పునరావాస విధానాలను ఉపయోగించి వికలాంగులకు తిరిగి నడిచే అవకాశాన్ని కల్పిస్తున్నారు.ఎన్నో కుటుంబాల్లో ఆనందాన్ని నింపుతూ, జీవితాంతం మంచానికే పరిమితమయ్యామని భావించిన వారికి కొత్త జీవితాన్ని ప్రసాదిస్తున్నారు.ఒక వికలాంగుడు మొదటిసారి తన కాళ్లపై నిలబడినప్పుడు వారి కుటుంబ సభ్యుల కళ్లలో కనిపించే ఆనందాన్ని చూసి తాను పొందే సంతృప్తి ప్రపంచంలో ఏ సంపదకన్నా గొప్పదని డాక్టర్ రవి తరచూ చెబుతుంటారు.

**పేదల కోసం అంకితభావం**

డాక్టర్ రవి సేవలు కేవలం వైద్య రంగానికే పరిమితం కావడం లేదు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, వికలాంగులకు సహాయక పరికరాల పంపిణీ, విద్యార్థులకు ప్రోత్సాహం, అవసరమైన వారికి ఆర్థిక సహాయం వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.చాలామంది డాక్టర్లు నగరాలకు మాత్రమే పరిమితమవుతున్న ఈ రోజుల్లో, తండాలు, గ్రామాలు, పల్లెల్లో నివసించే పేద ప్రజల వద్దకు స్వయంగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని సహాయం చేయడం డాక్టర్ రవిని ప్రత్యేక వ్యక్తిగా నిలబెడుతోంది."కొత్త తండా" గ్రామానికిగర్వకారణంకొత్త తండా అనే చిన్న గ్రామంలో జన్మించిన ఒక వ్యక్తి నేడు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతూ, వేలాది మంది జీవితాల్లో మార్పు తీసుకురావడం ఆ గ్రామానికే కాకుండా మొత్తం ఖమ్మం జిల్లాకు గర్వకారణంగా మారింది.తన వ్యక్తిగత విజయాలను మాత్రమే లక్ష్యంగా పెట్టుకోకుండా సమాజానికి తిరిగి ఇవ్వాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్న డాక్టర్ రవి, యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. కష్టపడి చదివితే, లక్ష్యాన్ని సాధిస్తే, ఆ విజయాన్ని సమాజానికి ఉపయోగపడేలా మలచవచ్చని ఆయన జీవితం నిరూపిస్తోంది.నిజమైన సేవకు నిలువెత్తు నిదర్శనం నేటి కాలంలో ప్రచారం కోసం సేవ చేసే వారు చాలామంది ఉన్నప్పటికీ, సేవే తన జీవిత లక్ష్యంగా భావించి నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేస్తున్న వ్యక్తులు చాలా అరుదు. అలాంటి అరుదైన వ్యక్తుల్లో డాక్టర్ బాదావత్ రవి ఒకరు.వైద్యుడిగా మాత్రమే కాకుండా, మానవతావాదిగా, సమాజ సేవకుడిగా, పేదల ఆశాకిరణంగా ఎదిగిన డాక్టర్ బాదావత్ రవి పేరు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలిచిపోతుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.



# సీత్ల పండుగ సందర్భంగా బోర్ నిర్మాణానికి శ్రీకారం

*వైరా టౌన్ జూన్ 12 (ప్రభాతవార్త)*

సీత్ల పండుగను పురస్కరించుకుని 14వ వార్డులో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో బోర్ నిర్మాణ పనులను మున్సిపల్



చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, వైస్ చైర్మన్ కట్లా సంతోష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు మున్సిపాలిటీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. సీత్ల పండుగ సందర్భంగా చేపట్టిన ఈ కార్యక్రమం స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ సెల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ,14వ వార్డు కౌన్సిలర్ ధీరావత్ వెంకటేశ్వర్లు, వెంకట్, ప్రజాప్రతినిధులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మద్దులపల్లి లో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మండల పార్టీ అధ్యక్షులు**

**గుజ్జర్లపూడి రాంబాబు, ఉపాధ్యక్షులు గోపి రెడ్డి**

*కామేపల్లి, జూన్ 12 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామం లో వివిధ పార్టీలకు చెందిన పలువురు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, మండల ఉపాధ్యక్షులురెడబోతు గోపిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చేరారు.సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య సారథ్యంలో జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమం కు ఆ కర్షితులై ఆయా పార్టీలకు రాజీనామా చేసి ఇమ్మడి వెంకట రాములు, బుర్ర లింగ స్వామి, రాసాల శ్రీను, కడారి వెంకటేశ్వర్లుతదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు మండల పార్టీ అధ్యక్షులు రాంబాబు తెలి పారు.మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింతగా బలోపేతం చేస్తామని, కాంగ్రెస్ కంచుకోట చరిత్రను ఎన్నటికీ చెరగనివ్వమని అన్నారు.పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి, అర్హులైన వారందరికీదశలవారీగా ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ ఫలాలను అందించి ఆదుకోవడం జరు గుతుందన్నారు.తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి షేక్ పతే మహమ్మద్, జిల్లా నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్,ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి.గబ్రు నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు గట్టి కొప్పుల నారాయణ రెడ్డి, ఇమ్మడి రామనాథం, కాలసాని వెంకట బిక్షం, ఆదెర్ల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.






# మైనర్ బాలిక పై అత్యాచార నిందితున్ని శిక్షించాలి

**జిల్లా రజక సంఘం అధ్యక్షులు జూపల్లి కృష్ణ**

*కారేపల్లి జూన్ 12 ప్రభాతవార్త*

నేడు సభ్యసమాజం తల దించుకునే రీతిలో ఖమ్మం నగరంలో 12 ఏళ్ల బాలికపై జరిగిన అమానుష అత్యాచార,హత్యాయత్న ఘటనను ఖమ్మం జిల్లా రజక సంఘం అధ్యక్షులు జూపల్లి కృష్ణ తీవ్రంగా ఖండించారు. కారేపల్లి లో శుక్రవారం మాట్లాడుతూ అభం శుభం తెలియని చిన్నారి



జీవితాన్ని ఛిద్రమయ్యేలా చేసి దారుణానికి ఒడిగట్టిన నిందితుడికి నాగరిక సమాజంలో స్థానం లేదని పేర్కొన్నారు. ఈ ఘటనలో నిందితుడు ఏ రాజకీయ పార్టీకి చెందినవాడైనా, ఎంతటి ప్రభావశీలుడైనా చట్టం ముందు తల వంచాల్సిందేనని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి పది లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియో చెల్లించాలని, మెరుగైన ఉచిత వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ఘటన జరిగి నాలుగు రోజులైన జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు స్పందించక పోవటం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనకు పాల్పడిన నిందితున్ని కఠినంగా శికించాలని డిమాండ్ చేశారు. బాధితురాలికి న్యాయం జరిగే వరకు జిల్లా రజక సంఘం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కిరాజు సురేష్ జూపల్లి శీను రంజిత్ గడ్డం కోటి వెంకటరమణ సాయి తుపాకుల దరువులు సిహెచ్ వీరభద్రం పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం కార్యవర్గ సభ్యురాలిగా రంగా వాసవి

*వైరా టౌన్ జూన్ 12 (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం కార్యవర్గ సభ్యురాలిగా రంగా వాసవి ని నియమించారు.వైరా కి చెందిన రంగ వాసవి ను నియమిస్తూ నియామక పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు రాయపూడి భవాని అందజేశారు. .ఈ



సందర్భంగా రంగ వాసవి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా అధ్యక్షురాలు రాయపూడి భవాని, మరియు ఆర్యవైశ్య పెద్దలు వనమా విశ్వేశ్వరరావు, నూకల వాసు, తిరుమల కృష్ణమూర్తి సూచనలు సలహాలుతో పని చేస్తాను, ఆర్యవైశ్య మహాసభ ద్వారా సేవ చేసేందుకు ఈ అవకాశం కల్పించిన ఆర్యవైశ్య పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, నూకల వాసు, పెరుమాళ్ళ కృష్ణమూర్తి , వజినేపల్లి చక్రవర్తి, నూకల ప్రసాదరావు, మిట్టుపల్లి కిరణ్ ,కొల్లా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# బి పాస్ అకౌంట్లో పంచాయతీ సిబ్బంది వేతనం

*కారేపల్లి జూన్ 12 ప్రభాతవార్త*

సింగరేణి మండలం రావోజీ తండా గ్రామపంచాయతీ సిబ్బందికి శుక్రవారం టీఎస్ బిపాస్ అకౌంట్లో మే నెలకు సంబంధించి వేతనం జమ అయ్యింది. జిల్లా అధికారులు ఎంపీడీవో ఆదేశాల మేరకు పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి నెలసరి వేతనం చెక్కులను గ్రామ సర్పంచ్ బాలు నాయక్ పంచాయతీ కార్యదర్శి కొండపల్లి అనిల్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ విధుల నిర్వహణలో పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం వహించవద్దని సమయపాలన పాటిస్తూ పనిచేయాలని కోరారు. ప్రతినెల సిబ్బంది వేతనం అకౌంట్లోనే జమవుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ ఏపిజె అబ్దుల్ కలాం అవార్డు గ్రహీత డా. రమేష్‌కు సన్మానం

పెనుబల్లి, జూన్ 12, ప్రభాతవార్త: వైద్య రంగంలో గ్రామీణ ప్రాంత వాసులకు చేసిన సేవకు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇన్స్పిరేషన్ అవార్డు ను డాక్టర్ రమేష్ అందుకున్న నేపథ్యంలో పెనుబల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, మండల నాయకులు మందడపు అశోక్ కుమార్, తేజావత్ తావు, గౌస్, గునగంటి లక్ష్మి నారాయణ, మాలోత్ హథీరాం, పంది ప్రసాద్,కొర్సా బుచ్చయ్య, గరిడేపల్లి శ్రీను, వెదుళ్ల రాంబాబు తదితరులు డాక్టర్ రమేష్ ను శాలువాతో సన్మానించారు. అనంతరం నిరుపేదలకు సేవలు అందిస్తూ, ఆపరేషన్లు సులువుగా చేసి వేల మంది ప్రాణాలను కాపాడిన రమేష్ సేవలు అభినందనీయం అని వెంకట్రావు ప్రశంసించారు.



## మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి..

**- అర్బన్ పార్కులో మొక్కలు నాటిన ఫారెస్ట్ అధికారులు..**

సత్తుపల్లి జూన్ 12 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి పట్టణంలోని నీలాద్రి అర్బన్ పార్కులో ఫారెస్ట్ రేంజ్ అధికారి సిహెచ్ ఎల్లయ్య ఆధ్వర్యంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు శుక్రవారం మొక్కలు నాటారు. రోజురోజుకు పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని నివారించాలంటే మొక్కలు పెంచండి పర్యావరణాన్ని పరిరక్షించండి, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజలకు, అధికారులకు ,అన్ని వర్గాల ప్రజలకు ,పిలుపునిచ్చారు. మొక్కలు నాటిన అధికారులు సీఐ తుమ్మలపల్లి శ్రీహరి, మున్సిపల్ కమిషనర్ కే నరసింహం, ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, ఈజీఎస్ ఏపీవో బాబురావు, డిప్యూటీ రేంజ్ అధికారి ఎం,వేణుమాధవ్, తదితర అధికారులుమొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారులు ఆర్ నాగరాజు ,కొండారెడ్డి, అరుణ్ కుమార్, బీట్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి...

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు...**

సత్తుపల్లి జూన్ 12 ప్రభాతవార్త:



సత్తుపల్లి మండలం చెరుకుపల్లి గ్రామంలో గత 35 సంవత్సరాలుగా పోడు కొట్టి సాగు చేసుకుంటున్నా భూములకు పట్టాలు ఇవ్వకుండా అట్టి భూముల్లోకి గిరిజనలను రానీయకుండా ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారని దీనిపై వెంటనే చర్యలు చేపట్టి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు . అదేవిధంగా గిరిజనులకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే ఆదుకోవాలని శుక్రవారం సిపిఐ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోరుతూ ఎమ్మార్వో కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి ఎమ్మార్వోపున్నం సత్యనారాయణకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దండు ఆదినారాయణ మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారుల అతిఉత్సాహం టిఆర్ఎస్ ప్రభుత్వ మూర్ఖపు ధోరణి వల్ల గిరిజనులు ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములు బీడులుపడాల్సిన పరిస్థితి వచ్చిందని హరితహారం పేరుతో వందల కోట్ల రూపాయలు మట్టి పాలు చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులు జోక్యం చేసుకొని గిరిజనులకు పోడు భూములకు పట్టాలు వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు గిరిజనులకి ఇవ్వాలని తద్వారా పేదలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు సిపిఐ మండల కమిటీ సభ్యులు తాటి వీరభద్రం తాట్రాజులు మహిళా సమైక్య జిల్లా కోశాధికారి రంజాన్ బి రైతు సంఘం నాయకులు కోలేటి వెంకటేశ్వర్లు, తాటి రత్తమ్మ, తారబోయిన రాజమ్మ, వెంకటేశు, కృష్ణ, భద్రమ్మ, కోరంభద్రమ్మ, గడ్డం కృష్ణయ్య గడ్డం రాజులు ,తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు ఇంటిగ్రేటెడ్ స్కూలుకు ఆరున్నర కోట్లు మంజూరు...

**- చీఫ్ ఇంజనీర్ నుంచి ఆర్డర్ తీసుకుంటున్న ఎమ్మెల్యే...**

సత్తుపల్లి జూన్ 12 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మించాలని ప్రతిష్టాత్మకంగా తీసుకొని సత్తుపల్లి నియోజకవర్గం కు స్కూలు మంజూరు చేసింది. కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో ప్రయోగాత్మకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం 250 కోట్ల రూపాయలతోనిర్మించనున్నారు. ఇట్టి స్కూల్లో అన్ని వర్గాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు చేరి విద్యను అభ్యసించుకునేవిధంగా ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసి నిర్మిస్తుంది. ఈ స్కూలు రహదారి సౌకర్యం కొరకు రూ6: 50 కోట్ల రూపాయలతో రోడ్ నిర్మాణం ప్రొసీడింగ్ ఆర్డర్ను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ హైదరాబాద్ జోగా రెడ్డి, ఖమ్మం సూపరిండెంట్ ఇంజనీర్ వెంకటరెడ్డి ద్వారా ఆర్డర్ కాపీని శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద హైదరాబాదు ఎర్రమంజిల్ కార్యాలయంలో తీసుకున్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి పెండింగ్ ఫైళ్లపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి...

**- సెక్రటేరియట్‌లో అధికారులతో ఫైళ్లు పరిశీలించిన ఎమ్మెల్యే...**

సత్తుపల్లి జూన్ 12 ప్రభాతవార్త:

హైదరాబాద్‌లోని డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఉన్న ముఖ్యమంత్రి సహాయ నిధి కార్యాలయంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డామట్టా రాగమయి దయానంద్ సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి సంబంధించిన పెండింగ్ ఫైళ్ళు , రీవాలిడేషన్ ఫైళ్లను సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు సహాయం త్వరితగతిన అందేలా పెండింగ్‌లో ఉన్న ఫైళ్ల పురోగతిని సమీక్షించి, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే మట్టరాగమయి దయానంద్ సూచించారు. ఆమె వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఉన్నారు.






## విశ్వశాంతి విద్యార్థులకు బాసర ట్రిపుల్ ఐటీలో స్థానం...

**- బాసర ట్రిపుల్ ఐటీ లో సీట్లు సంపాదించినఅఖిల్, అర్బాజ్**

సత్తుపల్లి జూన్ 12 ప్రభాతవార్త: సత్తుపల్లివిశ్వశాంతి విద్యాలయానికి





చెందిన విద్యార్థులు కేఅఖిల్ , ఎం.డి. అర్బాజ్ అలీ చదువుల తల్లి సరస్వతి దేవి కొలువుదీరిన బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించి పాఠశాల పేరు నిలబెట్టారు. శుక్రవారం విడుదలైన ప్రవేశ ఫలితాల్లో ఇద్దరూ సీట్లు కైవసం చేసుకున్నారు.వీరిద్దరూ ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు విశ్వశాంతి విద్యాలయంలోనేచదువుకున్నారు.ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో అఖిల్ 574 మార్కులు సాధించాడు. స్థానిక ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహంలో ఉంటూ చదివిన అఖిల్, బీసీ వసతి గృహాల్లో నివసిస్తూ పదో తరగతి చదివిన విద్యార్థులలో జిల్లాలోనే అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిగా గుర్తింపు పొందాడు. ఈ సందర్భంగా ఇటీవల బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా రూ.10 వేల నగదు పురస్కారం, జ్ఞాపికతో పాటు సన్మానం అందుకున్నాడు.

**- సత్తుపల్లి సత్తా చాటిన అర్బజ్ అలీ...**

అదేవిధంగా ఎం.డి. అర్బాజ్ అలీ పదో తరగతిలో 573 మార్కులు సాధించడంతో పాటు ఇటీవల ప్రకటించిన తెలంగాణ పాలీసెట్–2026 ఫలితాల్లో 120కి 120 మార్కులు సాధించి రాష్ట్ర ప్రథమ ర్యాంకు కైవసం చేసుకున్నాడు. ఈ విజయంతో సత్తుపల్లి ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చాడు. అర్బాజ్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, సత్తుపల్లి ఏసీపీ వసుంధరా యాదవ్ ఐపీఎస్, పోలీస్ బెటాలియన్ కమాండెంట్ అంజయ్య తదితర ప్రముఖులు సన్మానించారు. ఇద్దరు విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించడం పట్ల విశ్వశాంతి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## సత్తుపల్లిలో సర్దార్ జలగం వెంగళరావు వర్ధంతి వేడుకలు...

సత్తుపల్లి జూన్ 12 ప్రభాతవార్త: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి



ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత సర్దార్ జలగం వెంగళరావు 27వ వర్ధంతి వేడుకలు సత్తుపల్లిలోని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశానుసారం కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జె.వి.ఆర్ పార్కు లో ఏర్పాటు చేసిన స్వర్గీయసర్దార్ జలగం వెంగళరావు కాంస్య విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్పర్సన్, మహమ్మద్ రెహానా కమల్ పాషా బొంతు సుమలత వేణు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్ర పరిశ్రమల మంత్రిగా ఆనాడు స్వర్గీయ సర్దార్ జలగం వెంగళరావు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు నేడు చిరస్థాయిగా నిలిచాయని ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్ల గుండ్ల నరసింహారావు, మహమ్మద్ కమల్ పాషా, పింగళి శామ్యూల్, ఉడత నేను అప్పారావు, పలువురు కౌన్సిలర్స్ కాంగ్రెస్ నాయకులు అభిమానులు హాజరైన వారిలో ఉన్నారు.

# రైతులకు సంకెళ్లు వేసిన దొరలు నేడు మొసలికన్నీరు కారుస్తున్నారు

**రైతుల కష్టం తెలియని వాళ్లకు ప్రభుత్వంను విమర్శించే హక్కు లేదు**

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధ్వజం**

*నేలకొండపల్లి, జూన్ 12 ప్రభాతవార్త:*

రైతుల సమస్యల పై ప్రశ్నిస్తే సంకేళ్లు వేసిన దొరలు, నేడు రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. శుక్రవారం బైరవునిపల్లి గ్రామం నందు నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతుల కష్టం తెలియని వాళ్లు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. గత ప్రభుత్వం రైతులకు సంకేళ్లు వేస్తే ప్రస్తుత ఇందిరమ్మ ప్రభుత్వం రైతును రాజును చేస్తుందన్నారు. రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ కూడ చెల్లించిన రైతు ప్రభుత్వం తమదన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నామని ఆయన చెప్పారు. ధాన్యం కొనటం వెనకా ముందైతే కేంద్ర ప్రభుత్వం, బీఆర్ఎస్ నాయకులు నానా మాటలు మాట్లాడరన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ గింజను కొనుగోలు చేశామన్నారు. ఈ సీజన్ లోనే 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంను కొనుగోలు చేసినట్లు ఆయన చెప్పారు. ప్రజాదర్బార్ లో 11 వేల దరఖాస్తులు ఇందిరమ్మ ఇళ్ల కు ధరఖాస్తులు అందాయన్నారు. రాష్ట్రంలో మొదటి విడత లో 4.50 లక్షలు ఇచ్చామన్నారు. రెండో విడత 2.50 లక్షల ఇళ్ల ఇచ్చే కార్యక్రమం ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ఉచిత విద్యుత్, ఉచిత బస్సు, సన్న బియ్యం ను పేదలకు అందజేస్తున్నట్లు ఆయన చెప్పారు. అంతకు ముందు గ్రామంలో నూతనంగా నిర్మించిన కాటమయ్య దేవాలయాన్ని ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కాటమయ్య దేవాలయం చైర్మన్ పోలంపల్లి నాగేశ్వరరావు దంపతులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, భైరవునిపల్లి గ్రామ సర్పంచ్ గుండపనేని లక్ష్మణరావు, రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు, అజయ్ తండా గ్రామ సర్పంచ్ తేజవత్ శివాజీ, రాజారాంపేట గ్రామ సర్పంచ్ రాయపూడి రామారావు, మంగాపురంతండా గ్రామ సర్పంచ్ ధీరావత్ అశోకరాణి, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్, నెల్లూరి భద్రయ్య, బచ్చలకూరి నాగరాజు, లక్కం ఏడుకొండలు, పసుపులేటి శ్రీలత, పసుపులేటి ఉపేందర్, నంబూరి రామారావు, జెర్రిపోతుల సత్యనారాయణ, ధీరావత్ రాధాకృష్ణమూర్తి, మరికంటి ఉమారాణి, గుండు సైదులు, రమేష్, గోళ్ల శ్రీనివాసరావు, గరిడేపల్లి రామారావు, యం.వెంకన్న, పాకనాటి కన్నారెడ్డి, చెరుకుపల్లి రాజేష్, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సహకారం సద్వినియోగం చేసుకోవాలి

**దివ్యాంగుల పునరావాస కేంద్రంలో తల్లిదండ్రులతో ఎంపీడీవో టీ జశ్వంత్ కుమార్**

*కూసుమంచి, జూన్ 12 (ప్రభాతవార్త ) :*

దివ్యాంగులైన పిల్లలకు ప్రభుత్వం నుంచి అందించే ప్రతి సహకారాన్ని సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని కూసుమంచి ఎంపీడీవో టీ జస్వంత్ కుమార్ సూచించారు. కూసుమంచి మండలం దివ్యాంగుల పునాస కేంద్రంలో దివ్యాంగుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల అభివృద్ధి అధికారి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పునరాస కేంద్రంలో అందించే అన్ని రకాల సేవలు గురించి తెలుసుకొని వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని, ప్రభుత్వం ద్వారా అందించే అన్ని రకాల పథకాలు సద్వినియోగం చేసుకోవాలని తెలియచేశారు. దివ్యాంగుల అభివృద్ధి గురించి దివ్యాంగుల తల్లిదండ్రులతో ముఖాముఖిగా మాట్లాడి వారి అభివృద్ధిని అడిగి తెలుసుకోవడం జరిగింది. దివ్యాంగులకు అందించే పునరావాస సేవల పరికరాలును పరిశీలించడం జరిగింది. దివ్యాంగుల పునరావాస కేంద్రం కొత్త బిల్డింగ్ కొరకు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు స్థలం కొరకు జిల్లా పరిషత్ సీఈఓ కి లేఖ రాయడం జరిగిందని అక్కడి నుంచి అనుమతి రాగానే పురావస కేంద్రం నిర్మించుటకు కృషి చేస్తానని ఎంపీడీఓ తెలిపారు. హై స్కూల్ నందు కేంద్రం ఏర్పాటు చేయుట వలన సకలాంగుల పిల్లలతో కలిసి ఆటలాడుకోవడం చదువుకోవడం, సకలాంగుల పిల్లలతో పాటు మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు వీరికి కూడా అందుతాయని సూచించారు. అదేవిధంగా దివ్యాంగుల పునరావాస కేంద్రంలో అందిస్తున్నటువంటి ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ స్పెషల్ ఎడ్యుకేషన్ వంటి తెరఫీలను అందరూ వినియోగించుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ సమావేశమునకు మండల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు గోపె సుమాంజలి, చంద్రకళ, పుష్పాంజలి గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు, మాధవి, రాయల శ్రీనివాసరావు ఏ.పి.ఎం, డి ఆర్ డి ఏ ఖమ్మం నుండి శారద, ఏ.పి.ఎం, బి మోహన్ రావు సీసీ , (ఎన్ హెచ్ సీ ), సిబ్బంది ప్రొఫెషనల్ స్పీచ్ థెరపిస్ట్, స్పెషల్ ఎడ్యుకేటర్ లు దివ్యాంగుల తల్లిదండ్రులు హాజరైనారు.



# గుడిసెలలో నివసిస్తున్న వారి స్థితిగతుల పై సర్వే

*నేలకొండపల్లి, జూన్ 12 ప్రభాతవార్త*

:గ్రామీణ ప్రాంతాలలో పూరి గుడిసెలలో నివసిస్తున్న వారి స్థితిగతుల పై ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో సర్వే చేపట్టింది. దీంట్లో భాగంగా శుక్రవారం మండ్రాజుపల్లి తండా లో నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య సర్వే ను ప్రారంభించారు. గుడిసెలలో వారు ఎంత కాలం ఉంటున్నారు, ఎంత మంది ఉంటున్నారు, వారి జీవన విధానం ఏమిటీ, ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేస్తే నిర్మాణం చేసుకోగలరా, వారికి ఉన్న వనరులు ఇతరత్రా అంశాల పై గుడిసె గుడిసె కు ఆయన వెళ్లి క్షేత్ర స్థాయిలో సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో యం.యర్రయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతీ గుడిసెలో నివసిస్తున్న వారి వివరాలను సేకరిస్తున్నట్లు చెప్పారు. వీరిలో అర్హత కలిగిన వారి జాబితాను జిల్లా అధికారులకు పంపనున్నట్లు తెలిపారు. అన్ని గ్రామాలలో క్షేత్ర స్థాయిలో గుడిసె, గుడిసెకు వెళ్లి పరిశీలించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండ్రాజుపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి యం.రామారావు తదితరులు పాల్గొన్నారు.



# చిట్‌ఫండ్ కంపెనీలపై ఫిర్యాదు

*కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:*

జిల్లాలోని కొన్ని చిట్‌ఫండ్ సంస్థలు అమలు పిటిషన్ల (ఈపీ) వ్యవహారంలో చట్టబద్ధమైన విధానాలను పాటించడం లేదని ఆరోపిస్తూ న్యాయవాది ఎ.వి. రమణ జిల్లా ప్రధాన న్యాయమూర్తికి ఫిర్యాదు చేసినట్లు ఒక ప్రకటనలో శుక్రవారం పేర్కొన్నారు. ముఖ్యంగా కపిల్ చిట్ ఫండ్స్, మార్గదర్శి చిట్ ఫండ్స్ తదితర సంస్థలు చందాదారులు, షూరిటీలకు సరైన విధంగా నోటీసులు అందజేయకుండానే కోర్టుల నుంచి ఈపీ ఆదేశాలు, వారెంట్లు పొందుతున్నట్లు తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. నోటీసుల సక్రమ సర్వీస్ లేకుండా చేపడుతున్న చర్యలు సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని, దీంతో అమాయక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బాధితులకు తమ వాదనలు వినిపించే అవకాశం కల్పించకుండా బలవంతపు చర్యలు తీసుకోవడం న్యాయ ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందన్నారు. ఈ నేపథ్యంలో చిట్‌ఫండ్ కంపెనీలు దాఖలు చేస్తున్న అమలు పిటిషన్లలో నోటీసుల జారీ, సర్వీస్ విధానం, వారెంట్ల జారీ ప్రక్రియపై సమగ్ర విచారణ జరిపి, చట్టబద్ధమైన విధానాలు కచ్చితంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కోరినట్లు తెలిపారు. ప్రజల హక్కుల పరిరక్షణ, సహజ న్యాయ సూత్రాల పరిరక్షణతో పాటు న్యాయవ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని బలోపేతం చేయడమే తన ఫిర్యాదు ప్రధాన ఉద్దేశమని రమణ పేర్కొన్నారు.




# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి పొంగులేటి

*ప్రభాత వార్త ఖమ్మం రూరల్ :*

పేదల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం ఏదులాపురం మున్సిపల్ పరిధిలోని రాంలీలా ఫంక్షన్ హాల్‌లో కల్యాణలక్ష్మి ్మ, షాదీ ముబారక్ పథకాల కింద 76 మంది లబ్ధిదారులకు ఆయన చెక్కులను పంపిణీ చేశారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.



**ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..** అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంత ఇంటి కలను సాకారం చేస్తున్నామని చెప్పారు. గత రెండున్నర ఏళ్లుగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డుల వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. ప్రజల ఆశీస్సులతో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత, కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ వినయందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆకాల వర్షంకు కూలిన ఇళ్లు

*నేలకొండపల్లి, జూన్ 12 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో గురువారం రాత్రి కురిసిన ఆకాల వర్షంకు ఇళ్లు కూలిపోయాయి. ప్రహరీ గోడ లు పడిపోయాయి. రహదారులు చిత్తడిగా మారాయి. మండ్రాజుపల్లి గ్రామంలో తుమ్మా నాగయ్య అనే వ్యక్తి ఇంటి ప్రహరీ గోడ నేలమట్టమైంది. నిరుపేద కుటుంబం కావునా ప్రభుత్వం ఆర్థిక సహాయం ను అందించాలని పలువురు కోరారు. అలాగే, కోనాయిగూడెం గ్రామంలో బిందె చిరంజీవి అనే నిరుపేద కు చెందిన ఇల్లు శిధిలావస్థకు చేరటంతో రాత్రి కురిసిన వర్షం కు ఇంటి ముందు బాగం పడిపోయింది. చిన్న పిల్లలతో ఆ కుటుంబం బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. అంతేకాక,నేలకొండపల్లి గ్రామం నందు పలు దుకాణాల పై రోడ్డు పక్కన ఉన్న చెట్లు కూలిపోవడంతో చిరు వ్యాపారం చేసే దుకాణదారులకు తీవ్ర నష్టం జరిగింది. చెన్నారం, నేలకొండపల్లి తదితర గ్రామాలలో చిన్న పాటి వర్షం కు రోడ్లన్నీ చిత్తడిగా మారాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



# మధిర, ఎర్రుపాలెం మండలాల్లో 14 వంతెనలకు అనుమతులు

### డిప్యూటీ సీఎం కృషితో బ్రిడ్జిల నిర్మాణానికి రూ.47.90 కోట్లు మంజూరు

**మధిర జూన్12, ప్రభాతవార్త**

మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అంతర్గత రహదారుల నిర్మాణం కు అనుసంధానంగా అవసరమైన 14 వంతెనల పునర్నిర్మాణానికి 47.90 కోట్లు మంజూరు చేశారు. ఈ మేరకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ద్వారా పరిపాలన అనుమతులు జారీ అయ్యాయి. వీటిలో ప్రధానంగాఎర్రుపాలెం నుండి గంపలగూడెం వెళ్లే రహదారి లో ఉన్న బ్రిడ్జి పునర్నిర్మాణానికి రూ.3.20 కోట్లు మంజూరయ్యాయి. అలాగే ఇదే రహదారిపై కి.మీ6 వద్ద ఉన్న వంతెన పునర్ నిర్మాణానికి 6.40 కోట్లు, బనిగండ్లపాడు నుండి ముదుసు మర్రీ వెళ్లే రహదారిలో తొమ్మిదో కిలోమీటర్ పరిధిలో రెండు బ్రిడ్జిల నిర్మాణానికి రూ.3.95 కోట్లు, పిడమ్మూడి రోడ్డు నుండి గన్నవరం గ్రామానికి వెళ్లే రహదారిలో బ్రిడ్జి నిర్మాణానికి రూ.4.కోట్లు, వెంకటాపురం నుండి గట్ల గౌరవరం వెళ్లే రహదారిలో సత్యనారాయణపురం గ్రామం వద్ద బ్రిడ్జి నిర్మాణానికి రు. 4.10 కోట్లు, ఇదే రహదారిలో కిలోమీటర్ 3/5 పరిధిలో 4 వంతెనల పునర్నిర్మాణానికి రూ5.60 కోట్లు మధిర మండలం మాటూరు పేట గ్రామం వద్ద నిదానపురం మాటూరుపేట రోడ్డుపై హై లెవెల్



బ్రిడ్జి డ్రైన్ల నిర్మాణానికి రూ1.40 కోట్లు రాయపట్నం బ్రిడ్జి నుండి మోటమర్రి రోడ్డుపై బ్రిడ్జి పునర్నిర్మాణానికి రూ3.60 కోట్లు, చెసి నేను పాలెం ఇల్లూరు రోడ్డుపై హైలెవలు బ్రిడ్జి పునర్నిర్మాణ పనులకు రూ. 2.30 కోట్లు, దెందుకూరు ఖమ్మంపాడు గ్రామాల మధ్య హై లెవెల్ బ్యూటీ పునర్ నిర్మాణ పనులకు రూ.5.60 కోట్లు, మీనవోలు తొండల గోపవరం రోడ్డుపై బ్రిడ్జి నిర్మాణ పనులకు రూ.2.50 కోట్లు మధిర నందిగామ రోడ్డు పై రెండు మైనర్ బ్రిడ్జిల పునర్నిర్మాణ పనులకు రూ.5.50 కోట్లు విడుదలయ్యాయి. రహదారుల నిర్మాణంతో మారనున్న గ్రామాల రూపురేఖలు నియోజకవర్గ పరిధిలో మారుమూల గ్రామాలను మండల కేంద్రాలకు సమీప పట్టణాలకు అనుసంధానం చేస్తూ నిర్మిస్తున్న రహదారులు అవసరమైన బ్రిడ్జిల పునర్నిర్మాణ ప్రక్రియతో గ్రామాల రూపురేఖలు మారనున్నాయి. ప్రధానంగా వ్యవసాయ ఆధారిత ప్రాంతంగా ఉన్న మధిర నియోజకవర్గం లో గ్రామాలను పట్టణాలకు అనుసంధానం చేయడం ద్వారా రైతులు పండించిన పంటలను మార్కెటింగ్ చేసుకోవడంతో పాటు పట్టణాలతో పాటు సమీప మండల కేంద్రాలు రాష్ట్రీయ రహదారులకు అనుసంధానం కావడంతో రాకపోకలు విస్తృతం కావడం ద్వారా ఈ ప్రాంతాలు అభివృద్ధి బాటలో అడుగేయనున్నాయని చెప్పవచ్చు. కాంగ్రెస్ శ్రేణులు ప్రజల హర్షం మధిర ఎరుపాలెం మండలాలలో రూ 47.90 కోట్ల అంచనా తో రహదారిల విస్తరణకు అనుసంధానంగా అభివృద్ధిలను పునర్నిర్మాణం చేపట్టే పనులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నిధులు మంజూరు చేయడం పట్ల రెండు మండలాల పరిధిలోని కాంగ్రెస్ నాయకులు గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు ప్రత్యేకించి ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.గ్రామీణప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ పనులు చేపట్టబడుతున్నాయి. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధే ధ్యేయంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నిరంతరం కృషి చేస్తూ మధిర ప్రాంతానికి భారీ నిధులు తీసుకువస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు.

# తాలిపేరు ఎడమ కాలువలో నీటి ప్రవాహానికి అడ్డంకులు తొలగించాలి

### ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### దుమ్ముగూడెం పర్యటనలో జిల్లా కలెక్టర్ అంకిత్

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త**

దుమ్ముగూడెం మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం పర్యటించి తాళిపేరు ప్రాజెక్టు ఎడమ కాలువతో పాటు దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా తాళి పేరు ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ ద్వారా సాగునీటి సరఫరా దుమ్ముగూడెం పి హెచ్సి లో వైద్య సేవల నిర్వహణపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు తౌలుత వీరభద్రపురం గ్రామం వద్ద తాళిపేరు ప్రాజెక్టు ఎడమ కాలువను పరిశీలించిన కలెక్టర్ కాలువ పరిస్థితులు నీటి ప్రవాహం ఆయకట్టు వివరా లను అధికారులను అడిగి తెలుసుకున్నారు తాళిపేరు ప్రాజెక్టు ద్వారా సుమారు 24,700 ఎకరాల భూమికి సాగునీరు అందుతుండగా ఎడమ కాలువ 46.46 కిలోమీటర్ల పొడవుతో 34 డిస్ట్రిబ్యూటరీల ద్వారా సుమారు 21,100 ఎకరాల ఆయకట్టుకు నీటిని సరఫరా చేస్తున్నట్లు అధికారులు వివరించారు కాలువలో పెరిగిన గడ్డి చెత్త పూడికను వెంటనే తొలగించి నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.





రైతులకు సాగునీరు సకాలంలో అందేలా కాలువల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయకట్టు చివరి భూముల వరకు నీరు చేరేలా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారుఅనంతరం దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ఆరోగ్య కేంద్రంలోని వివిధ విభాగాలను పరిశీలించి వైద్య సేవల నిర్వహణపై సమగ్రంగా పరిశీలించారు ఇన్పేషెంట్ వార్డును సందర్శించి చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు సౌకర్యాల గురించి తెలుసుకున్నారు వైద్యులు సిబ్బంది హాజరు వివరాలు సేవల నిర్వహణను పరిశీలించారు. ఫిజికల్ ఫిట్నెస్ సర్టిఫికెట్ కోసం వచ్చిన విద్యార్థులతో మాట్లాడి వారి వివరాలను తెలుసుకున్న కలెక్టర్ ఫిట్నెస్ సర్టిఫికెట్ల జారీకి అనుసరిస్తున్న విధానంపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఔషధ నిల్వల గదిని పరిశీలించి మందుల నిల్వలు, అందుబాటులో ఉన్న స్టాక్ వివరాలను తనిఖీ చేశారు అలాగే ఇన్పేషెంట్ ఔట్పేషెంట్ రిజిస్టర్లు ఇతర వైద్య రికార్డులను పరిశీలించారుపాముకాటు, తేలు కాటుకు గురైన రోగులకు అవసరమయ్యే అత్యవసర మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు పాముకాటుకు గురైన వ్యక్తికి అందించే చికిత్స విధానం అనుసరించే వైద్య ప్రోటోకాల్పై వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ రైతులకు సాగునీరు సకాలంలో అందించేందుకు కాలువల నిర్వహ ణను సమర్థవంతంగా చేపట్టాలని అలాగే ప్రభు త్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన సత్వర వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ శాఖలు సమ న్వయంతో పనిచేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఇరిగేషన్ ఈ ఈ జానీ, డాక్టర్ రుక్మాకర్‌రెడ్డి సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు




## బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం

### జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ రాజేందర్

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 12:**

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ (డి.ఎల్.ఎస్.ఎ) సెక్రటరీ రాజేందర్ పిలుపునిచ్చారు. ఆయన శుక్రవారం ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో మణుగూరులోని శ్రీవిద్య జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ, 14 సంవత్సరాలలోపు పిల్లలను ఎక్కడైనా బాల కార్మికులుగా గుర్తిస్తే తక్షణమే ఛైల్డ్ లైన్ఖ నంబర్లు 1098 లేదా 100 కి సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. అనంతరం దీనికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సీఐ నాగబాబు, ఏ.ఎల్.ఓ రజిత, సుశీల, ఇందిరా, హైమావతి, భద్రమ్మ, శ్రీను, కోటేష్, రాజేష్, మోహన్ జ్యోతి, మోనిక తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

### మణుగూరు కోర్టు మేజిస్ట్రేట్ సూరి రెడ్డి

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 12**



బాల కార్మిక వ్యవస్థ సమాజానికి శాపమని, దీన్ని పూర్తిగా నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మణుగూరు కోర్టు మేజిస్ట్రేట్ కంబపు సూరి రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తోగ్గూడెంలోని ఇటుకల తయారీ పరిశ్రమలో మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 ఏళ్ల లోపు పిల్లలను పనుల్లో చేర్పించడం చట్టవిరుద్ధమన్నారు. పిల్లలను పనిలో పెట్టుకునే యజమానులపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా, పునరావాస పథకాలను ఉపయోగించుకుని పిల్లలను బడికి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షులు గురు కృష్ణ, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పద్మావతి, న్యాయవాది వాసవి, కోఆర్డినేటర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి

### అర్బన్ పార్కులో మొక్కలు నాటిన ఫారెస్ట్ అధికారులు

**సత్తుపల్లి జూన్ 12 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి పట్టణంలోని నీలాద్రి అర్బన్ పార్కులో ఫారెస్ట్ రేంజ్ అధికారి సిహెచ్ ఎల్లయ్య ఆధ్వర్యంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు శుక్రవారం మొక్కలు నాటారు. రోజురోజుకు పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని నివారించాలంటే మొక్కలు పెంచండి పర్యావరణాన్ని పరిరక్షించండి, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజలకు, అధికారులకు ,అన్ని వర్గాల ప్రజలకు ,పిలుపునిచ్చారు. మొక్కలు నాటిన అధికారులు సీఐ తుమ్మలపల్లి శ్రీహరి, మున్సిపల్ కమిషనర్ కే నరసింహం, ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, ఈజీఎస్ ఏపీవో బాబు రావు, డిప్యూటీ రేంజ్ అధికారి ఎం,వేణుమాధవ్, తదితర అధికారులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారులు ఆర్ నాగరాజు ,కొండారెడ్డి, అరుణ్‌కుమార్, బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.